స్థాపితం : 1930 LONGEST LIVING NEWS PAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

ప్రచురణ : నెల్లూరు పబ్లికేషన్స్ లిమిటెడ్ తొలిప్రచురణ : నెల్లూరు తొలివార్తాపత్రిక

సమైక్యత

సంపుటి : 77 సంచిక :41 13.10.2006 శుక్రవారం 12పేజీలు వెలపై : రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో పిండుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు ఆత్మీయులకు అత్యాధునిక వసతులతో , అన్ని రంగులతో డెకొరేటెడ్ హాల్స్ (అన్ని రకముల ఎల్క్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలుకే

మీ డి.ఆర్. ఉత్తమ ★ ★ ★ హోటల్

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

వివాదాస్పద నిర్ణయాలే సిఎంకిష్టం!

రాజశేఖరరెడ్డి ప్రభుత్వ నిర్ణయాలు మరొకసారి వివాదంలో చిక్కుకున్నాయి. ఆయన తీసుకునే నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయా లేక వివాదం వుంటేనే నిర్ణయం తీసుకుంటున్నాడా అన్న



విషయం బోధ పడడం లేదు. కర్నూలు జిల్లా నందికొట్కూరు ప్రాంతం ముఠానేత గౌరు వెంకటరెడ్డికి ఆయన ప్రసాదించిన క్షమాభిక్షను సుప్రీంకోర్టు తప్పు పట్టింది. ఆ నిర్ణయాన్ని రద్దు చేయడంతో పాటు, రాజకీయ రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని రాజకీయ అవసరాల కోసం దుర్వినియోగం చేయడం సమంజసం కాదని ఆక్షేపించింది.

గౌరు వెంకటరెడ్డి కర్నూలు జిల్లాలో పేరు మోసిన ఫ్యాక్షన్ నేత. పెద్ద నేర చరిత్ర వుంది. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డికి ఆయన ముఖ్య అనుచరుడు. ఇద్దరు ప్రత్యర్థులను కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయనకు జీవిత ఖైదు పడింది. శిక్ష రద్దు కోసం వెంకటరెడ్డి హైకోర్టు, సుప్రీం కోర్టులను కూడా ఆశ్రయించాడు. కానీ, అన్ని చోట్లా శిక్ష ఖరారు చేశారు. జైలు జీవితం తనకు దుర్భరంగా వుందని, తాను అక్కడ వుండలేక పోతున్నానని గోల చేశాడు వెంకటరెడ్డి. తన అనుచరుడి ఆవేదన ముఖ్యమంత్రి మనసును కరిగించింది.

రాజ్యాంగం ప్రకారం క్షమాభిక్ష అధికారం గవర్నర్‌కు వున్నప్పటికీ, తనకు తానుగా ఆ పని చేయలేడాయన. అందుకు చాలా తతంగమే వుంటుంది. క్రింది స్థాయి నుంచి అధికారులు తమ సిఫార్సులతో కూడిన నివేదికలు పంపాలి; హోంమంత్రిత్వ శాఖ దాన్ని పరిశీలించాలి; ముఖ్యమంత్రి పరిశీలించాలి; మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపి, గవర్నర్‌కు సిఫార్సు చేయాలి. అప్పుడు కానీ రాజ

నందికొట్కూరు ప్రాంతం ముఠానేత గౌరు వెంకటరెడ్డికి సిఎం ప్రసాదించిన క్షమాభిక్షను సుప్రీంకోర్టు తప్పో పట్టింది.

ముద్ర వేయడానికి వీలు లేదు. ముఖ్యమంత్రి మనోభీష్టం ఇందులో ఇమిడి వుంది కాబట్టి, ఈ తతంగమంతా ఆఘమేఘాల మీద నడిచింది. గౌరు వెంకటరెడ్డి జైలు నుంచి విముక్తుడై హాయిగా ఇంటి పట్టున భార్యా పిల్లలతో సుఖ జీవనం చేస్తున్నాడు.

హత్యల వంటి నేరానికి పాల్పడిన ఖైదీ విషయంలో అంత ఉదారంగా వ్యవహరించడం కచ్చితంగా తప్పే. ఆ విషయం ముఖ్యమంత్రికి కూడా తెలుసు. కానీ అనుచరుడన్న సానుభూతి ఆయన చేత తప్పు చేయించింది. ముఖ్యమంత్రి రాజకీయవాది కాబట్టి, అటువంటి తప్పులు చేయడంలో వింతేమీ లేదు. కానీ కలెక్టర్, ఎస్పీ, హోంశాఖ కార్యదర్శి వంటి అధికారులు గుడ్డిగా నివేదిక మీద సంతకాలు పెట్టడం ఏమిటన్నది ప్రశ్న. వెంకటరెడ్డి మంచి కాంగ్రెస్ కార్యకర్త అనే కారణంతో క్షమాభిక్షకు సిఫార్సు చేశారు అధికారులు. రాను రాను ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల ప్రవర్తన ఎంత హీనంగా, దగుల్బాజీతనంగా, నీచంగా తయారౌతున్నదో అర్థం చేసుకోవడానికి ఈ కారణం వింటే చాలు.

సుప్రీం కోర్టు అభిశంసన

సుప్రీంకోర్టు తీర్పులో తనను ఎక్కడా పేరు పెట్టి ఆక్షేపించలేదు కాబట్టి, తాను బాధ్యత వహించవలసిన అవసరం లేదని చెప్పి తప్పించుకొంటున్నాడు ముఖ్యమంత్రి. అయితే ఇటువంటి వుదంతాలు జనంలో ఎటువంటి చర్చకు దారితీస్తాయో ఆయన



అర్థం చేసుకొన్నట్లు కన్పించడం లేదు. ఫ్యాక్షన్ నేతలు, హంతకులను కౌగిలించుకోవడం ద్వారా జనానికి ఎటువంటి సందేశాలు వెళ్తున్నాయో కూడా ఆయన పట్టించుకోవడం లేదు. పార్టీలో కానీ, ప్రభు

తరువ 7వ పేజీలో

దినేష్‌రెడ్డికి మళ్లీ ఛాన్స్

దినేష్‌రెడ్డికి అరణ్యవాస శిక్ష నుంచి విముక్తి లభించింది. ఆర్టీసి ఛేర్మన్ పదవి దక్కింది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారికి అత్యంత సన్నిహితులైన పోలీసు అధికారులలో దినేష్‌రెడ్డి ఒకరు. ఆయన అధికారంలోకి రాగానే, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపిగా నియమించారు. కొద్ది కాలానికే, సిటీ పోలీసు కమిషనర్‌గా బాధ్యత అప్పచెప్పారు. డిజిపి తర్వాత అంత కీలకమైన పోస్టు – సిటీ పోలీసు కమిషనర్. దినేష్‌రెడ్డి స్వభావరీత్యా సౌమ్యుడు; సంస్కారి. నిజాయితీ పరుడు కూడా. పోలీసు వ్యవస్థలో



నిజాయితీ అనే పదం ఎంత అరుదైపోయిందో తెలిసిన సంగతే. అయితే, కారణమేదో తెలియదు కానీ, చంద్రబాబు రాజ్యం నడిచిన తొమ్మిదేళ్లలో దినేష్‌రెడ్డికి అజ్ఞాత వాసం గడపవలసి వచ్చింది. ఆయనకు ఏ దశలోను ఒక్క మంచి పోస్టింగ్ ఇవ్వలేదు. అందుకు కారణాలు చాలానే వున్నాయి. పోలీసు శాఖలో ఒక వర్గానికి ఆయనంటే విముఖత వుంది.

అయితే రాజశేఖరరెడ్డి రాగానే తనకు లభించిన ప్రాధాన్యత దినేష్‌రెడ్డి సద్వినియోగం చేసుకోలేక పోయారు. పోలీసు శాఖలో ఒక వర్గం ఆయన పట్ల తీవ్ర విముఖత పెంచుకునే పరిస్థితి తలెత్తింది. కారణమేదో తెలియదు కానీ, వున్నట్లుండి ఒకరోజు దినేష్‌రెడ్డిని కమిషనర్ పోస్టు నుంచి తప్పించి వేశాడు ముఖ్యమంత్రి. కొంతకాలం ఏ పోస్టింగ్ ఇవ్వకుండా ఉంచి ఆ తర్వాత ఆర్టీసి ఛేర్మన్ పదవి కట్టబెట్టారు. ఆ తర్వాత కూడా డ్రగ్ నియంత్రణ బాధ్యత అప్పచెప్పాడు. సిటీ కమిషనర్ చేసిన వాడికి, డ్రగ్ నియంత్రణ అంటే అరణ్యవాసం క్రిందే లెక్క. ఈ

తరువ 11వ పేజీలో

ఈనాడుకు పోటీగా నేడు

ఈనాడు దినపత్రిక మీద ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రారంభించిన యుద్ధం రోజు రోజుకూ వుధృతం అవుతుందే తప్ప ఉపశమించడం లేదు. రామోజీరావుతో రాజీపడి ప్రయోజనం లేదు, ఇంతదూరం వచ్చిన తర్వాత, ఒకవేళ ఆయన ముందు సాష్టాంగపడినా తన పత్రికలో వేరొక రకంగా రాయలేడు కాబట్టి, అటూ ఇటూ తేల్చుకోవడమే మేలు అన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చేశారాయన. రామోజీరావు వైఖరి కూడా అట్లనే వుంది.

ఈనాడు పత్రికను, రామోజీరావు వ్యాపారాలను, ఆస్తులను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టవచ్చో, అన్ని పద్ధతులనూ వాడి చూస్తున్నాడు ముఖ్యమంత్రి. తనతో సన్నిహితంగా మెలిగే ప్రతి మంత్రి, ఎమ్మెల్యే, కాంగ్రెస్ కార్యకర్తలకు స్పష్టంగా చెప్తున్నారాయన, ఈనాడు చదవడం మానివేయాలని. గ్రామాలలో పలుకుబడి వున్న వారందరూ, మొత్తం గ్రామంలో మరెవ్వరూ కూడా ఈనాడు కొని చదివే అవకాశం లేకుండా చేయాలని ఆదేశాలిస్తున్నారు. తన మాట విని కాంగ్రెస్ వాదులంతా ఈనాడు చదవడం మానివేస్తే, ఆ పత్రిక సర్క్యులేషన్ మూడు నాలుగు లక్షల మేర పతనమై పోతుందని

కడప జిల్లాకు చెందిన కొందరు ఎన్ఆర్ఐలు వచ్చే మార్చి నెలారంభంలోగా 8 ఎడిషన్లతో నేడు పత్రికను తేనున్నారు. ఈనాడులోని వుద్యోగస్తులందరినీ కొత్త పత్రికలోకి తేవాలన్నది వీరి వ్యూహం.

ఆయన అంచనా. రఘువీరారెడ్డి, గీతారెడ్డి, బొత్సా సత్యనారాయణ వంటి మంత్రులు ఈ వాదనకు వత్తాసు పలుకుతున్నారు. ప్రకటనల విషయంలో ముఖ్యమంత్రి చాలా సీరియస్‌గా వున్నారు. విధిలేని పరిస్థితిలో తప్ప ఈనాడుకు ప్రకటనలు ఇవ్వవద్దని స్పష్టంగా ఆజ్ఞాపించారు. జిల్లా స్థాయిలో కాంగ్రెస్ నేతలు, కలెక్టర్లు కూడా ఈ ఆజ్ఞ పాటించాలన్నది హుకుం.

మరొక ప్రక్క ఈనాడుకు పోటీగా ఒక కొత్త పత్రిక పెట్టే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. కడప జిల్లాకు చెందిన కొందరు ఎన్ఆర్ఐలు ఇందుకు నాంది పలికారు. వచ్చే మార్చి నెలారంభంలోగా ఎనిమిది ఎడిషన్లతో "నేడు" అనే పేరుతో వీరి పత్రిక వెలువడబోతున్నది. ఆయా జిల్లాలలో స్థల సేకరణ కూడా పూర్తి అయ్యిందని తెలుస్తున్నది. అన్ని విధాలా ఈనాడుకు పోటీగా నేడును తీర్చిదిద్దబోతున్నారు. వీలైనంత వరకు ఈనాడు సంస్థ నుంచే ఉద్యోగులను రప్పించాలని సూచించాడట ముఖ్యమంత్రి. రిపోర్టర్లు, మార్కెటింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్, ప్రెస్ తదితర విభాగాలకు చెందిన వుద్యోగులను

తరువ 6వ పేజీలో

నెల్లూరులో మాఫియా సామ్రాజ్యం!

నెల్లూరును మాఫియా రాజ్యంగా మలచాలన్న మహదాశయంతో క్రమేస్తున్నట్లున్నారు కాంగ్రెస్‌వాదులు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, ప్రయివేటు ఇళ్లు కూలగొట్టడం, కాంట్రాక్టుల దోపిడీ, పోలీస్ స్టేషన్లను తమ అడ్డాలుగా మార్చుకోవడం,

నగరంలో ఎవరు బ్రాందీ షాపు పెట్టుకోవాలన్నా తన అనుమతి తీసుకోవాలని ఆదేశించారట ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. దీన్ని పాటించిన వారికి ఎటువంటి ఇబ్బందులు వుండవు. ప్రతిపక్షీయులు అన్ని నిబంధనలు పాటించినా షాపు తెరిచే అనుమతి రావడం లేదు.

అధికారులను చెప్పుక్రింద తేళ్లుగా మార్చుకోవడం వంటి మాఫియా తరహా చర్యలన్నిటినీ ఒక పథకం ప్రకారం నెరవేరుస్తున్న పెద్ద మనుషులు ఇప్పుడు బ్రాందీషాపుల మీద పడ్డారు. నిజానికి గూండాలు, మాఫియాతత్వం వున్నవారు, ఫ్యాక్షనిస్టులు, రాజకీయ అరాచకవాదులు తమ అక్రమ కోవాలన్నా తన అనుమతి తీసుకోవాలని ఆదేశించారట ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి. అనుమతి అంటే ఏమిటో, రాజకీయ వాదుల నుంచి అదెట్లా ప్రత్యేకంగా వివరించి చెప్పనవసరం లేదు. నూటికి తొంభై నుంచి ఆ ఆదేశాన్ని పాటించి, గొడవ లేకుండా సర్దుక పోయారు. అందుకు సిద్ధం కాని వారికి చట్టం ప్రకారం అన్ని నిబంధనలూ పాటించి, కట్టవలసిన ప్రభుత్వ రుసుము కట్టినా షాపు తెరిచే అనుమతి రావడం లేదు. రాజకీయ వివక్షత వల్ల తన వ్యాపారానికి కల్గుతున్న ఆటంకాలను ప్రశ్నిస్తూ వెంకటేశ్వరపురానికి చెందిన ఒక బ్రాందీషాపు యజమాని హైకోర్టుకు వెళ్లాడు. ఆ కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు, నెల్లూరులోని బ్రాందీ షాపులు నిబంధనలకు అనుగుణంగా వున్నాయా లేవా అన్న వివరాలతో నివేదిక ఇమ్మని అధికారులను ఆదేశించింది.

ఎక్సైజ్ నిబంధనల ప్రకారం బడులు, గుడులకు కనీసం 100 మీటర్ల దూరం పాటించాలి. ఈ కొలతలలోనే ఎక్సైజ్ అధికారులు తమ చాకచక్యం ప్రదర్శిస్తూ వుంటారు. తమను సంతృప్తి పరిచిన వారి విషయంలో మీటర్ టేప్ ఎన్ని వంకలు తిరగమంటే అన్నీ తిరుగుతుంది; కాదు అనుకున్న వారి షాపుల దగ్గరకు వచ్చేసరికి నిటారుగా చెక్కుముక్క వలె మారిపోతుంది. వెంకటేశ్వరపురం కూడలిలోని సప్తగిరి బార్ విషయంలో ఇదే జరిగిందట. ఎమ్మెల్యే అనుమతి లభించని కొద్దిమందిలో వీరూ ఒకరు. దీని యజమానులలో ఒకరు తెలుగుదేశం అభిమాని కావడంతో ఎమ్మెల్యే పిలుపుకు స్పందించలేదట. దానితో ఆయన షాపు, అక్కడున్న వెంకటేశ్వరస్వామి గుడికి దగ్గరలో వుందనే సాకుతో అనుమతి నిరాకరించారు అధికారులు. హైదరాబాదు వున్నతాధికారులకు అప్పీల్ చేస్తే, వారు విచారణ జరిపి, షాపు ఇచ్చేయమని ఆదేశించారట. కానీ నెల్లూరు వరకు చెప్పే వరకు నువ్వు ఎంత పెద్ద అధికారుల నుంచి ఆదేశాలు తెచ్చినా చెత్తబుట్టలో వేయడం తప్ప తాను చేయగలిగింది ఏదీ లేదని చేతులెత్తేశాడట.

వెంకటరమణ థియేటర్ దగ్గరున్న మరొక షాపు విషయంలోను ఇదే జరిగింది. చాలా ఏళ్ల నుంచి ఇక్కడ ఈ షాపు వుంది. ఈ ఏడాది కొత్తగా దానికి ఎదురుగా మరొకటి ప్రారంభించారట. అందులో ఎమ్మెల్యే ఇష్టురాలైన మహిళా కార్పొరేటర్ భాగస్వామి అట. దానితో ఈ పాత షాపుకు అనుమతి ఇవ్వడానికి లేదని ఒత్తిడి తెచ్చింది. నిజానికి ఇక్కడ బడి లేదు, గుడీ లేదు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఒక ఫైనాన్స్ కంపెనీ అధినేతకు సంబంధించిన షాపు కూడా ఇదే మహిళా కారణంతో మూత బడినట్లు తెలుస్తున్నది.



నెల్లూరు ఆర్టీసి బస్టాండ్ దగ్గర సర్వోదయ కాలేజి ఎదురుగా నిబంధనలకు వ్యతిరేకంగా వెలసిన సింధూర బార్ అండ్ రెస్టారెంట్.

నెల్లూరులో జరుగుతున్న రాజకీయ అరాచకాల గురించి ఎన్నిసార్లు వ్రాసినా, కొత్తవి పుట్టుకొని వస్తూనే వున్నాయి. నిజం చెప్పాలంటే, వీటిపై వార్తలు వ్రాయడానికే రోత కల్గుతున్నది. ఎంత వ్రాసినా, ఎన్ని సార్లు వ్రాసినా సంబంధితులలో ఇసుమంత మార్పు కూడా రావడం లేదు. ప్రజలను తమను ఓట్లు వేసి గెలిపించింది, అధికారం కట్టబెట్టింది అక్రమార్జన కోసమే అన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చేసినట్లున్నారు వారు. అరాచకాలు, మాఫియా పోకడలు తమ హక్కు అన్నట్లు భావిస్తున్నారు. మళ్లీ ఎన్నికలంటూ వస్తే ఇటువంటి నీచులకు బుద్ధి చెప్పే అవకాశం జనానికి లభించదు. అంతవరకు ఓపిక పట్టక తప్పదు. కానీ ఈలోగా నెల్లూరు సంస్కృతే భ్రష్టుపట్టి పోయే ప్రమాదం కన్పిస్తున్నది. విచారించదగిన విషయం అదే.

శాసన మండలికి భలే పోటీ

శాసనమండలి ఏర్పాటు వరకు ఆగలేక పోతున్నారు, ఆ పదవులపై ఆశ కల్గిన వారు. మండలి ఏర్పాటు ఎప్పుడు జరుగుతుందో తెలియదు; ఎన్నికలకు ఇంకా ఎన్ని నెలల వ్యవధి వుందో అసలే తెలియదు.



నెల్లూరు ఎమ్మెల్యే ఇష్ట సఖి, కార్పొరేటర్ భానుశ్రీ ప్రమేయంతో కుక్కల గుంట విజిఎస్ కళ్యాణ మండపం ఎదురుగా కార్పొరేషన్ స్థలంలో నిర్మితమైన దేవాలయం.

నెల్లూరులో జరుగుతున్న రాజకీయ అరాచకాల గురించి ఎన్నిసార్లు వ్రాసినా, కొత్తవి పుట్టుకొని వస్తూనే వున్నాయి. నిజం చెప్పాలంటే, వీటిపై వార్తలు వ్రాయడానికే రోత కల్గుతున్నది. ఎంత వ్రాసినా, ఎన్ని సార్లు వ్రాసినా సంబంధితులలో ఇసుమంత మార్పు కూడా రావడం లేదు. ప్రజలను తమను ఓట్లు వేసి గెలిపించింది, అధికారం కట్టబెట్టింది అక్రమార్జన కోసమే అన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చేసినట్లున్నారు వారు. అరాచకాలు, మాఫియా పోకడలు తమ హక్కు అన్నట్లు భావిస్తున్నారు.

పట్టభద్రుల నియోజక వర్గం ఓటరుగా చేరడం చీకాకు కార్యక్రమమే. పాతిక ముప్పయి ఏళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేసిన వారు ఆ పత్రం సంపాదించడం కష్టంగా మారుతున్నది. కానీ డిగ్రీ సర్టిఫికేట్ లేనిదే ఓటు రాదు. ఆర్డీఓ లేదా ఎమ్మార్వో కార్యాలయానికి స్వయంగా వెళ్లి ఓటు నమోదు చేసుకోవలసి రావడంతో, ఎంతో మంది ఆ పనికి పూనుకోవడం లేదు. ఓటర్ల

ఏప్రిల్‌లో జరిగే ఎన్నికలకు ఇప్పటి నుంచే హంగామా

సంఖ్య తగ్గడానికి ఇదొక కారణం. డిగ్రీలు పాసైన వారిలో స్థానికంగా వుండేవారి సంఖ్య తక్కువ. ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిపోయి వుంటారు. వారందరూ ఎన్నికలకు దూరమై పోతున్నారు.

ఈ రెండు నియోజక వర్గాలలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి నవంబరు 6తేది చివరి గడువు. నవంబరు 20తేది చిత్తు ప్రతి ప్రకటిస్తారు. అభ్యంతరాలకు డిసెంబరు 7తేది వరకు గడువు

కొలవ 6వ పేజీలో

కగరంలో ఎవరు బ్రాందీషాపు పెట్టు

ర్జనకు మొదటగా ఎందుకనేది సారా వ్యాపారాన్నే ఎందువల్లనో నెల్లూరులో మాత్రం దీనికి చివరి స్థానం దక్కింది.

ఎమ్మెల్యే దాదాగిరి తప్ప వున్నతాధికారుల పెత్తనం అమలు జరగని దుస్థితి నెలకొని వుండడంతో, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గారు ఆ యజమానిని పిలిచి, ఎమ్మెల్యే అప్పటికి రాజకీయం ఏ మలుపు తిరుగుతుందో కూడా తెలియదు. కానీ మండలి సభ్యత్వాల కోసం ఇప్పటి నుంచే విరహబాధ అనుభవిస్తున్నారు. సాధారణ రాజ

చెదరిన దళిత స్వప్నం

బహుజన సమాజ్ పార్టీ రూపశిల్పి కాన్షీరాం కన్ను మూశారు. నాలుగు దశాబ్దాలు నిర్విరామ పోరాటంతో అలిసి సొలసి చిర విశ్రాంతి కోరుకున్నారు. తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ప్రభావితం చేసిన జాతి నేతలలో కాన్షీరాం మొదటి వరసలో నిలుస్తారు. భారతీయ దళిత సమాజాన్ని చైతన్య పరచడంలో కాన్షీరాం జరిపిన కృషి, సాధించిన ఫలితాలు అపురూపమైనవి. దళిత జాగృతిలో అంబేద్కర్ తర్వాత అంతటి ఘనతర స్థానం ఆయనకే దక్కుతుంది.

ఒక చిరు సంఘటన, ఒక చిన్న పుస్తకం కాన్షీరాం జీవితాన్ని ఊహించని మలుపులు తిప్పాయి. పంజాబ్‌కు చెందిన చమర్ కులస్తుడాయన. సాధారణ కుటుంబం, సగటు జీవితం. డిగ్రీ చదివి, రిజర్వేషన్ కోటాలో ఉద్యోగం పొంది, అందరితో పాటుగా బ్రతికాడు కొంతకాలం. షెడ్యూల్ కులానికి చెందిన ఒక సహ వుద్యోగికి న్యాయంగా రావలసిన ప్రమోషన్ విషయంలో అగ్ర వర్ణాలకు చెందిన ఉన్నతాధికారి చేసిన దుర్న్యాయం ఆయనలో దళితుల అణిచివేత పట్ల ఆలోచనలు రేకెత్తించాయి. ఆ ఆవేశంలోనే, ఒక మిత్రుడి సలహాతో అంబేద్కర్ రచించిన అనిహిలేషన్ ఆఫ్ కేస్ట్ అనే పుస్తకం చదివాడు. అందులోని ఒక్కొక్క అక్షరం ఆయన హృదయంలో కల్లోలం రేపింది. ఒకే రాత్రి, నిద్ర మానుకుని, ఏకబిగిన, తెల్లవారే లోపల మూడుసార్లు మొత్తం పుస్తకాన్ని చదివాడట. అంతే, ఆ క్షణం నుంచి కాన్షీరాం జీవిత గమనం మారిపోయింది.

ఆయన అంబేద్కర్ వలె మేధావి కాదు; పెద్ద పెద్ద చదువులు చదవలేదు; జనాన్ని ఉర్రూతలు పెట్టించగల ఉపన్యాస కళ కూడా అబ్బలేదు. కానీ ఆయనలో వ్యూహ చతురత వుంది. ఎప్పుడు ఏ ఎత్తు వేస్తే రాజకీయం ఎట్లా మలుపులు తిరుగుతుందో, తన గుప్పెటలోకి వస్తుందో ఆయనకు బాగా తెలుసు. నూటికి ఎనభై మంది దళితుల ఓట్లతో 15 మందికి మించని అగ్ర వర్ణాల వారు రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నారన్న సూక్ష్మాన్ని బాగా అర్థం చేసుకున్నాడు కాన్షీరాం. ఆ కీలకాన్ని కదిలించగలిగితే దేశ రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న రహస్యాన్ని అవగతం చేసుకున్నాడు. ఓట్లు మావి రాజ్యం మీదా, చెల్లదు కాక చెల్లదు అనే నినాదంతో కోట్లాది దళితులలో ఆలోచన బీజాలు నాటాడు. కేవలం చమర్ కులస్తుల మద్దతుతో ప్రారంభించి, ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలన్నిటినీ ఒక త్రాటిమీద నడిపించగలిగాడు. బ్రాహ్మణాధిపత్యా

జమీన్‌రైతు

నికి సంకేతం వంటి ఉత్తరప్రదేశ్‌లో ఒక దళిత మహిళను అధికార పీఠంపై ఆశీనురాలిని చేశాడు. అగ్రవర్ణాల పార్టీగా పేరు పొందిన బిజెపిని సైతం ముక్కుపట్టి ఆడించి, తను స్థాపించిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి కల్పించాడు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, పంజాబ్, హర్యానా వంటి ఉత్తరాది రాష్ట్రాలలో బహుజన్ సమాజ్ పార్టీని ఒక బలీయమైన రాజకీయ శక్తిగా మలిచాడు. దళితులు ఏకమైతే, రాజ్యాధికారం వారిదే అన్న నిజాన్ని అందరికీ అర్థమయ్యేటట్లు చేశాడు. ఎస్సీ, ఎస్టీలతో పాటుగా వెనుకబడిన తరగతుల వారందరినీ దళిత వుద్యమంలో భాగస్వాములను చేయడం కాన్షీరాం సాధించిన గొప్ప విజయం. ఆ దూరదృష్టి వల్లనే ఆయన రాజకీయ లక్ష్యం అంత సులభంగా నెరవేరింది.

తరతరాలుగా యుగయుగాలుగా అణిచివేతకు గురైన ఒక సామాజిక వర్గాన్ని ఇంతగా పోరాట పంథా పట్టించడం ఆషామాషీ వ్యవహారం కాదు. మన గ్రామీణ సామాజిక వ్యవస్థ స్వభావం తెలిసిన వారికెవరికైనా ఇదెంత దుస్తరమైన కార్యమో అవగతమౌతుంది. నోరెత్తి మాట్లాడాలన్నా, ఊరిని ఎదిరించి నిలవాలన్నా పల్లెలలో నివసించే దళిత కుటుంబాలు ఎటువంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొంటాయో వర్ణించి చెప్పలేము. ఏ నక్సలైట్‌గానో, కరడు కట్టిన కమ్యూనిస్టుగానో మారి, హింసకు దిగితే తప్ప అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్ని ప్రశ్నించే సాహసం చేయలేవు దళిత కుటుంబాలు. కానీ కాన్షీరాం మార్క్సిజం వంటి సిద్ధాంతాలను ప్రాతిపదిక చేసుకోలేదు; హింసకు తావివ్వలేదు; రక్తపుటేరులు పారించలేదు; తిరుగుబాటు అన్వించలేదు; విప్లవ నినాదాలు చేయలేదు. రాజకీయ వ్యవస్థ స్వరూప స్వభావాలను, దళిత జనవాళి మానసిక స్థితిని బాగా అర్థం చేసుకుని, బిపోసన పట్టి, పూర్తి ప్రజాస్వామిక పోకడలతో దేశ రాజకీయాలను అనూహిత మలుపులు తిప్పాడు. కాళ్ల క్రింద అణిగిమణిగి పడి వుండడమే తలవ్రాత అనే భావన తప్పించి, దళితులూ అధికారం స్వంతం చేసుకోగలరు అని నిరూపించి చూపాడు. కాన్షీరాంలోని గొప్పతనం అది.

ఆయన జీవితం దళిత జాతి స్వప్నం. ఆ కల ఇప్పుడు చెదిరిపోయింది; కరిగిపోయింది. అయితే కాన్షీరాం నాటిన రాజకీయ బీజాలు మాత్రం వృధాపోవు. రానున్న రోజులలో అవి మహా వట వృక్షాలుగా ఎదగడం ధ్రువం.

జమీన్‌రైతు
12-10-1956
పేజీలు: 12 వెల:0-2-0

కొత్త ఆంధ్రప్రదేశ్‌కు 15 మంది మంత్రులు

కొత్తగా ఏర్పడనున్న ఆంధ్ర రాష్ట్రంలో 15 మంది మంత్రులుండగలరట. అందులో 9 స్థానాలు ఆంధ్ర రాష్ట్రానికి, 6 సీట్లు తెలంగాణాకు యివ్వబడగలవట. ఇదిగాక ఐదుగురు ఉపమంత్రులు గూడా వుంటారని, అందులో రెండు తెలంగాణాకు చెందుతవని తెలుస్తున్నది.

సంజీవరెడ్డి వర్గం వారు ప్రచార ముతోనే నాయకత్వం పొందజూస్తున్నట్లున్నది. ప్రచారముతోనే శాసన సభ్యులను భ్రమింప చేయవచ్చునని గూడా వీరి వుద్దేశ్యంగా కనబడుతున్నది. లేకపోతే కేవలం కల్పితమైన వార్తలను – పత్రిక ఒకటి చేతిలో వున్నది గదా అని – ప్రచారము చేసి ప్రజలను – శాసనసభ్యులను కంగారు పరచి, తమవైపుకు త్రిప్పుకోవాలనే ప్రయత్నం విపరీతంగా వున్నట్లున్నది. లేకుంటే కర్నూలులో మాట్లాడినా, నెల్లూరులో చెప్పినా, ఆంధ్ర దేశములో వినిపించినా, ఏ పత్రికలో చూచినా వీరిది ఒకే మాటగా వున్నది. ప్రచార విషయాలను ముందుగా నిర్ణయించుకొని, నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఈ వర్గం వారు వీటిని విడుదల చేస్తున్నట్లున్నది. ఇది కమ్యూనిస్టుల టెక్నిక్. మాటలలో, ప్రచారంలో వీరు యిటీవల కమ్యూనిస్టులను మించిపోతున్నారు.

విష ప్రచారం పల్లా గోపాలరెడ్డి బలం తగ్గదు

కాని వీరు ఎంత విష ప్రచారం జేసినా, ఎన్ని ఉపాయాలు పన్నినా, వీటి

50 శాతం పల్లె క్రితం

వల్ల గోపాలరెడ్డి బలం తగ్గదు. గోపాలరెడ్డి గారి వర్గాన్ని బలపరుస్తూ 81 మంది సంతకాలు జేశారు. ఇంకా ఈ వర్గానికి చెందిన నలుగురు మంత్రులు, బత్తెన రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు ప్రభృత ప్రజా పార్టీ సభ్యులు; చల్లపల్లి రాజా, రమణయ్య నాయుడు, జాగర్లమూడి చంద్రమౌళి వగైరా పెద్దలు దాదాపు 1500 మందికి పైగా సంతకాలు చేయకుండా వున్నారు. వీరిలో తరక సరకు క్రింద 10 మందిని తీసివేసినా, ఆంధ్ర శాసనసభ కాంగ్రెసు పార్టీలో 90కి తక్కువ లేకుండా గోపాలరెడ్డి గారికి రాగలవేది దృఢంగా చెబుతున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

డాక్టర్ మోడీకి పద్మశ్రీ బిరుద ప్రతిష్ఠాపనము

నేత్రదాని డాక్టర్ ఎం.సి.మోడీకి, ఈ నెల 6తేదీన రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ గారు పద్మశ్రీ బిరుదమును ప్రతిష్ఠాపించారు.

***

డాక్టర్ మోడీ గారు ఈ నెల 12తేదీ నుంది, భద్రావతి (మైసూరులో) ఉచిత నేత్ర క్యాంపును నిర్వహిస్తున్నారని తెలుస్తున్నది.

సాయిబాబా మందిర శంకు స్థాపనోత్సవం

నెల్లూరులో స్వతంత్ర పార్కుకు తూర్పున సాయిభక్త మండలిచే కొనుగోలు చేయబడిన స్థలంలో రేబాల లక్ష్మీ నర్సారెడ్డి గారి పదివేల విరాళంచే నిర్మింపబడనున్న సాయిబాబా మందిరానికి ఆంధ్ర సహకార శాఖోద్యోగి జి.విశ్వనాథం శెట్టి గారు 14-10-56తేదీ ఆదివారం ఉదయం 7.50 గంటలకు శంకుస్థాపన జరుపుదురు.

తొరవ 10వ పేజీలో

నేతలను 'దించే' హక్కు కావాలి

దేశంలో అత్యున్నత చట్టాలను చేసే లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు కనీస పరిజ్ఞానం లేని విషయం బాధను కల్గిస్తుంది. ఇటీవల ఎన్‌డిటీవి, పార్లమెంటు సభ్యులపై ఐదు ప్రశ్నలు సంధించింది. బాపూజీ పూర్తి పేరు... జాతీయ గీతం రాసిందెవరు? జాతీయ పతాకంలో ఎన్ని రంగులుంటాయి... జెండాలో పై రంగు ఏమిటి? జెండాలో చక్రాన్ని ఎక్కడి నుంచి గ్రహించామని ప్రశ్నించారు. దీనికి గాను రాజ్యసభ డిప్యూటీ ఛేర్మన్‌గా పనిచేసిన నజ్మా హెప్తుల్లా చెప్పిన సమాధానాలు నివ్వెరపరిచాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్పీ, మరో సమాజ్ వాది పార్టీ ఎమ్పీ జనరల్ నాలెడ్జ్ అందరికీ తెలియదు కదా అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా మొన్నటి వరకు పనిచేసిన సురవరం సుధాకరరెడ్డి కూడా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోయారు. జాతిపిత, జాతీయగీతం, జాతీయ జెండా గూర్చి తెలియని ఇటువంటి పార్లమెంటు సభ్యులను చూసి భారతమాత కన్నీళ్లు పెట్టి వుంటుంది. ఇటువంటి పార్లమెంటు సభ్యులను, ఎమ్మెల్యేలను రీకాల్ చేసే హక్కు ప్రజలకు వుండనవసరం లేదా? ఆలోచించండి.

మాలె – మాల్దీవ్స్ డా॥దయాకర్

తెలంగాణా మిథ్య

తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోరుకుంటున్నారని కెసిఆర్ ప్రగల్భాలు వలుకుతున్నాడు. అటువంటి పరిస్థితి కరీంనగర్‌లో లేదు. దీన్ని నిరూపించను సమైక్య ఆంధ్రా కోరే పార్టీలన్నీ ఒకవైపు, ప్రత్యేక తెలంగాణా కోరేవారు ఇంకోవైపు ఇద్దరు అభ్యర్థులను నిలబెడితే కెసిఆర్ బలమేమిటో బయటపడి పోతుంది.

నెల్లూరు పి.అరుణకుమారి

కలిచేడు ఆస్పత్రి ఎత్తేయడం బాధాకరం

సైదాపురం మండలంలోని కలిచేడు గ్రామంలో కేంద్ర, వైద్య ఆరోగ్య శాఖ నేతృత్వంలో నడిచే ఆస్పత్రి వుండేది. 50 పడకల ఈ ఆస్పత్రి నలుగురు డాక్టర్లు, 50 మంది సిబ్బందితో నడిచేది. దీనికి

జనవాణి

అనుబంధంగా టిబి ఆస్పత్రి కూడా వుండేది. గూడూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి ప్రాంతీయులకు ఈ ఆస్పత్రి ఎంతగానో అందుబాటులో వుండేది. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి పనబాక లక్ష్మి ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గ పరిధిలోని ఈ ఆస్పత్రిని మూసెయ్యడం బాధాకరం. అధికారంలో వున్న మంత్రులు కొత్త వాటిని మంజూరు చేయించాలే గానీ, వున్న వాటిని మూయిస్తే ఎలా?

కలిచేడు షేక్ మహబూబ్ బాష

పోలీసుల వైఖరి మారాలి

గత రెండు వారాలుగా నెల్లూరు పోలీసుల వ్యవహార శైలిని గర్హిస్తూ 'జమీన్ రైతు'లో వచ్చిన వార్తలు ఆలోచింపజేశాయి. పోలీసులకు జీతాలు బాగానే ఇస్తున్నా వారెందుకు లంచాల కోసం చేయి చాస్తున్నారో అర్థం కావడం లేదు. అన్యాయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసులు వారిపై జులుం ప్రదర్శించి విర్రవీగుతారు.

తొరవ 10వ పేజీలో

దీపావళి, రంజాన్ పండుగల స్పెషల్ డిస్కౌంటు
సూటింగ్స్ & షర్టింగ్స్‌పై 15% వరకు
జెంట్స్ రెడీమేడ్స్‌పై 30% వరకు
విమల్ జంక్షన్ కాపువీధి, నెల్లూరు.
8వ వార్షికోత్సవం మరియు దీపావళి శుభాకాంక్షలు
మారుతున్న కాలంతోపాటు ఆధునిక దంత వైద్యాన్ని
ప్రజలకు అందిస్తూ ఫిక్స్‌డ్ (సిరామిక్) పళ్ళు అమర్చుటలో
ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్న
డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి గారు
కాస్మొటిక్ డెంటల్ సర్జన్

అశ్విని మీల్టి స్పెషాలిటీ దంత వైద్యశాల
రామలింగాపురం మెయిన్ రోడ్డు,
Opp: ICICI ATM , నెల్లూరు. ఫోన్ : 2321353
Nellore ADS 99480 14745

నెల్లూరు సంగతులు

ఎయిడ్స్ డబ్బు స్వాహాపై కన్ను

భయంకరమైన వ్యాధి ఎయిడ్స్ నిర్మూలనకు జిల్లాకు ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ విడుదల చేసిన కోట్లాది రూపాయల నిధులు స్వాహా అయ్యాయి. వ్యాధిగ్రస్తులకు చేయూతనివ్వకపోగా, వ్యాధిరాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యం చేసే వ్యవహారాలన్నీ ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలన్నీ

సేవకులు ఎంత నీచులో?

మరిపోయాయి. దీనిమూలంగా రాష్ట్రంలోని ఎయిడ్స్ పీడిత జిల్లాలలో నెల్లూరు ప్రస్తుతం మూడవ స్థానంలో వుంది. నిధుల స్వాహా తప్ప, నియంత్రణ లేకపోవడం వల్ల జిల్లాలోని యువకులు పదుగురిలో ఒకరు ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నా ప్రభుత్వం నుంచి చిత్తశుద్ధి చర్యలు లేకపోవడం బాధాకరం. రెండేళ్ల క్రితం జిల్లాలోని 12 స్వచ్ఛంద సంస్థలకు ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు తీసుకోమని ప్రభుత్వం ఏడాదికి ఒక్కో సంస్థకు 15 లక్షల నుంచి 20 లక్షల మేర విడుదల చేసింది. అధికారులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గూడుపుఠాణి చేసి విడుదలైన 10 కోట్ల రూపాయలు స్వాహా చేశారు. ఈ వ్యవహారమై విమర్శలు వెల్లువెత్తడంతో 8 సంస్థలకు ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిధులు ఆపింది. ప్రస్తుతం చైతన్యజ్యోతి, డ్యూటీస్, సపోర్ట్, ముంగమూరు తోటల దగ్గర ఎయిడ్స్ కేంద్రాలకు నిధులు విడుదల చేస్తుంది. గతంలో సంస్థల మాదిరే ఈ

తొరవ 11వ పేజీలో



గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లల శస్త్ర చికిత్సల నిమిత్తం ప్రభుత్వ డ్రైవర్ల జిల్లా సంఘం తరపున 10వేల రూపాయల విరాళాన్ని జిల్లా కలెక్టర్ రవిచంద్రకు అందిస్తున్న సంఘం అధ్యక్షుడు రమణయ్య

కార్పొరేషన్‌లో సంక్షోభం

కార్పొరేషన్ వుద్యోగులు తాము చేయాల్సిన విధి నిర్వహణను మరచి పోవడం వల్ల సంస్థ పీకల్లోతు కష్టాల్లో చిక్కుకొంది. నెల్లూరు నగరంలో 70వేల మంది పన్ను చెల్లింపుదారులున్నారు. 33 రెవెన్యూ వార్డులుగా వున్న నగరంలో పన్నుల వసూళ్ల బాధ్యతలను ఇ-సేవా కేంద్రాలకు అప్పగించారు. కాని ఈ కేంద్రాలకు

ఖజానా ఖాళీ బొచ్చె

కార్పొరేషన్ సిబ్బంది సరైన డేటా సమర్పించక పోవడం వల్ల 32వేల మంది పన్నుల చెల్లింపుదారుల లావాదేవీల వ్యవహారంలో గందరగోళం చోటు చేసుకొంది. పీటిని సరిచేసే నాథుడే లేడు. దీంతో పన్నుల చెల్లింపులు నానాటికీ మందగిస్తున్నాయి. పన్నుల రూపేణా ఏడాదికి 10.5 కోట్ల రూపాయలు కార్పొరేషన్ ఖజానా చేరాలి. రెవెన్యూ వుద్యోగుల ద్వారా రోజూ ఐదారు లక్షల మేర వచ్చే వసూళ్లు, ఇ-సేవా కేంద్రాల ద్వారా 20వేలు దాటక పోయినా పట్టించుకొనే వారు లేరు. కార్పొరేషన్‌లో దినసరి ఖర్చు ఎంత తక్కువ అనుకున్నా రెండు లక్షలుంటుంది. ఈ మొత్తం కూడా రాకపోవడానికి కారణాలు కనుగొని పరిష్కరించే వారు కరువయ్యారు. కార్పొరేషన్ రెగ్యులర్ వుద్యోగులకు మూడు నెలలు, సొసైటీ వర్కర్లకు నాలుగు నెలల జీతాలు కలిపి మొత్తం 82 లక్షలు చెల్లించాల్సి వుంది. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా గతంలో వచ్చే రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వ

తొరవ 11వ పేజీలో

వ్యభిచారం, జూదం, ఇదే పోలీసు వేదం

కంచే చేను మేసిన చందాన జూద గృహాలను అరికట్టాల్సిన పోలీసులే వీరికి అండగా నిలచి ప్రోత్సహిస్తున్న వ్యవహారం చర్చనీయాంశమయ్యింది. నెల్లూరు నగరంలో పనిచేస్తున్న పోలీసులకు స్టేషన్ మామూళ్ల రూపేణా వస్తున్న సంపాదన చాలక రూరల్ మండలంలోని నరసింహకొండ, నవలాకులతోట ప్రాంతంలో జూద గృహాలు నిర్వహిస్తున్నారు. నవలాకులతోటలోని ఒక మల్లెతోటలోని బిల్డింగ్‌లో రోజూ లక్షల రూపాయల మేర జూదం నడుస్తుంది. ప్రతినిత్యం ఇక్కడ పోలీసులు వెళ్లి మామూళ్లు తీసుకొని ఎవరి నుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నట్లు తెలిసింది. కోవూ

ఎంత దుర్మార్గం?

రుకు సమీపంలోని మహాలక్ష్మి ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్‌లో పోలీసుల సహకారంతో జూదం, వ్యభిచార గృహం నడిచిన వ్యవహారాన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు ఇటీవల బహిర్గతం చేయడంతో సిఐ విజయభాస్కర్ క్లబ్‌పై దాడిచేసి, నిర్వాహకుల వద్ద లంచం డిమాండ్ చేసి ఎసిబి వలలో చిక్కుకొన్నాడు. నరసింహకొండ, నవలాకులతోట్లో నిర్వహిస్తున్న స్పెషల్ జూద గృహాలకు నెల్లూరు నుంచి పెద్ద ఎత్తున చతుర్ముఖ పారాయణ ప్రియులు వెళ్తున్నారు. సంసారాలను నిలువునా కూల్చే ఈ పెద్ద జూద గృహాలపై పోలీసు పెద్దలు దాడి జరిపి మూయించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఆహారం కొరత తప్పదా?

పారిశ్రామికాభివృద్ధి పేరిట పంట పండే భూములను ప్రభుత్వమే రైతుల నోర్లు కొట్టి పారిశ్రామిక వేత్తలకు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రజలు ఆహార ధాన్యాల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు చెప్పారు. 8తేది నెల్లూరు వచ్చిన ఆయన సిపిఎం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వ్యవసాయ భూములను ఎస్ఇజడ్‌లకు కేటాయించ వద్దని స్వయంగా చెబుతున్నా పట్టించుకొనే ప్రభుత్వ పెద్దలు లేరన్నారు. వేల ఎకరాలు ఒకచోట పరిశ్రమలకు కేటాయించడం సహేతుకం కాదు. వెయ్యి ఎకరాలకు మించకుండా బీడు భూములను ఎస్ఇజడ్‌లకు కేటాయించడం వుత్తమమన్నారు. మెట్ట ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల అభివృద్ధికి నోచుకోని ఆ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎస్ఇజడ్ ప్రాం

బి.వి.రాఘవులు అనుమానం

తాల్లో మన దేశానికి సంబంధించిన క్రిమినల్, సివిల్ చట్టాలు పనిచేయవన్నారు. అక్కడ ఏదైనా చేసుకోవచ్చనే చట్టంలోని వెసలుబాటుల వల్ల సంస్కృతి విఘాతమైన పనులు కూడా జరిగే అవకాశముందన్నారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల బొగ్గుపండే చేలను ఎస్ఇజడ్‌లకు కేటాయించకుండా పంట పండే భూములను కేటాయించడం విడ్డూరంగా వుందన్నారు. చైనాలో ఎస్ఇజడ్‌లను అభివృద్ధి చెందని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న విషయాన్ని భారత పాలకులు గుర్తెరిగితే మంచిదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకుడు జక్కా వెంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.పి.భానురాజు, నారు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నెల్లూరులోని గుండా ఆంజనేయులు కళ్యాణ

తొరవ 11వ పేజీలో

అమెరికన్స్, మిస్టర్ జంటిల్‌మెన్స్

అమెరికన్ల నుంచి ప్రపంచంలో ఎవరైనా మర్యాదను ఇచ్చి పుచ్చుకోవడం నేర్చుకోవాల్సిందేనని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 25 రోజుల పాటు అమెరికాలోని ఏడు రాష్ట్రాలలో పర్యటించిన చంద్రమోహన్‌రెడ్డి తన పర్యటనానుభవాలను 7తేది విలేకరులతో పంచుకొన్నారు. కొలరాడో, న్యూజెర్సీ రాష్ట్రాలలో తెలుగువాళ్లను వుద్దేశించి మాట్లాడే అవకాశం దగ్గింది. నేను పర్యటించిన ఏడు రాష్ట్రాలలో తెలుగువాళ్లు ప్రతిచోట కనిపించారు. గుర్తుపట్టి మాట్లాడారు. అమెరికన్లు అందరితో స్నేహపూరితంగా మసలుకొంటారు. ప్రభుత్వ వుద్యోగులకు ఓపిక జాస్తి. మన వుద్యోగులు వారి నుంచి

సోమిరెడ్డి సర్టిఫికేట్

ఎంతో నేర్చుకోవాల్సి వుందన్నారు. 16 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకులు స్వతంత్రంగా సంపాదించుకొని బతకాలి. ఈ పద్ధతి వాళ్లను స్వంతకాళ్ల మీద నిలబడేట్లు చేస్తుందన్నారు. భార్య, భర్తలలో ఎనలేని ప్రేమాభిమానాలు కనపడతాయి. తమలోని ఆప్యాయత, అనురాగాలు బహిరంగంగా ప్రదర్శిస్తుంటారు. ఏళ్ల తరబడి పెళ్లిళ్లు చేసుకోకుండా కలిసి జీవించే వాళ్లు ఎక్కువగా కనపడినా వీరివల్ల అక్కడి సమాజానికి వచ్చిన ఇబ్బందులేవీ లేవన్నారు. అనవసరంగా ఒకర్ని ఒకమాట అనడం వారిచేత అనిపించుకోవడం అనే పద్ధతికి అమెరికా వెళ్లి వచ్చాక తాను స్వస్తి పలకాలని నిశ్చయించుకొన్నట్లు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అట్లయితే నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డిని ఇకనుంచి విమర్శించరా అని విలేకరులు ప్రశ్నించగా ఈ వ్యవహారంలో వివేకానంద రెడ్డికి మాత్రం మినహాయింపు వుందని నవ్వుతూ చెప్పారు. తన బిజినెస్ పార్టనర్ కుమార్తె పెళ్లికి హాజరవ్వను అమెరికా వెళ్లి నట్లు చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇంటి ధ్వంసం కేసుపై ఐజి ఆరా!

నెల్లూరు శ్రీనివాస అగ్రహారంలో మాజీ కౌన్సిలర్ కిన్నెర కృష్ణమూర్తి ఇంటిని కడప రౌడీలు దౌర్జన్యంగా కూల్చివేసిన విషయమై బాలాజీనగర్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ గుంటూరు రేంజి ఐజి తెప్పించుకొని విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ ఘటన జరిగి మూడు వారాలైనా నిందితులను అరెస్ట్ చేయని విషయమై ఐజి, ఎస్పీ సూర్యనారాయణను వివరణ అడిగారట. కిన్నెర కృష్ణమూర్తి ఇంటిని కూల్చిన గడ్డం ప్రసాద్ బద్వేలు ప్రాంతానికి చెందిన జడ్పీటీసి సభ్యుడు సుబ్బారెడ్డి సహకారం తీసుకొన్నట్లు తెలిసింది. సుబ్బారెడ్డి ఈ డీల్‌లో తన పాత మిత్రుడైన బాలాజీనగర్ సిఐ తిరిపాలును కలిసి ఆయన సలహా మీదటే కృష్ణమూర్తి ఈ స్థలాన్ని ఆక్రమించి వున్నట్లు కలెక్టర్ రవిచంద్ర, ఎస్పీ సూర్యనారాయణకు ఫిర్యాదు ఇప్పించారు. డిఎస్పీ కన్నాబీ రావుకు, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చేత ఫోను చేయించడంతో పాటు పెద్దమొత్తంలో నజరానా ఇప్పించారు. ఇక్కడి ఎస్ఐలు,

తొరవ 11వ పేజీలో

తిడితే తప్పు - కొడితే ఒప్పు

నెల్లూరు కార్పొరేషన్ వుద్యోగులను 44వ డివిజన్ కార్పొరేటర్ సందాని బాష తిట్టిన వ్యవహారమై వీరికి ఎక్కడా లేని రోషమొచ్చింది. ఆఫీసు పనిమాని వీధుల్లో పడి నానాయాగీ చేసి సందానిపై కేసులు పెట్టారు. సందాని కార్పొరేషన్ వుద్యోగులను తిట్టకముందే అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ బాలసుబ్రహ్మణ్యాన్ని చితకబాదాడట. ఈ విషయాన్ని వుద్యోగులు, వారి సంఘాల నాయకులు బయట కూడా పడనీయలేదు. మరో ముఖ్య అధికారి ఎఇ శేషగిరిరావును ఇదే కార్పొరేటర్ గల్లీజు తిట్టుతో పలకరించినట్లు తెలిసింది. రెవెన్యూ అధికారిపై ఇదే కార్పొరేటర్ అమ్మనాబూతులు లంఘించుకొన్నా గమ్మునుండిపోయాడు. సందాని బాష కార్యాలయంలో వుద్యోగులతో గొడవ పడిన రోజు ఓ కార్పొరేటర్ అకౌంట్ సెక్షన్ అధికారిని నోటి

కార్పొ' వుద్యోగుల తీరిది

దూల తీరేవరకు తిట్టాడు. ఈ వ్యవహారాలన్నీ కార్పొరేషన్‌లో ఇప్పుడున్న ఉద్యోగులు, వారి నాయకులకు తెలుసు. కాని సందాని చేతిలో అధికారం లేకపోవడం వల్ల వారికి రోషమొచ్చింది. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు ఎంత చండాలంగా తిట్టినా ఇక్కడి వుద్యోగులు భరిస్తారనే దానికి పై సంఘటనలు సాక్షీభూతాలనవచ్చు.

రజకుల సమస్యలు తీర్చండి

జిల్లాలోని రజకులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు నెల్లూరు జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చదలవాడ రమణయ్య చెప్పారు. 8తేది నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో మూడు లక్షల మంది రజకులున్నారని, వీరిలో 90 శాతం మంది అనాదిగా వస్తున్న వృత్తినే ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారన్నారు. గతంలో మాదిరిగా గ్రామాలలో నవీటి భూములు, కంపమీళ్లు, వాగులు, వంకలు, చెరువులలో నీళ్లు

తొరవ 11వ పేజీలో

అదును తప్పిన సాయం

వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీతో 120 రకాల వస్తువుల్ని రైతులకందించే ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తే అనువుగాని సమయంలో వాటిని కేటాయించి అభాసుపాలవటం ఉదయగిరిలోని ఆ శాఖాధికారులకే చెల్లింది. జిల్లాలో డెల్టా

వ్యవసాయ శాఖ తీరిది

ఏరియాలో వివిధ రకాల సాగునీటి వనరుల ద్వారా రెండు మూడు కార్లు పంట పండించటం రైతులకు అలవాటు. కాబట్టి ప్రభుత్వమిచ్చే ప్రయోజనాలు వారికి ఎప్పుడిచ్చినా ఒకటే. అయితే వర్షాధారంతో పంటసాగు చేపట్టే ఉదయగిరి ప్రాంత పరిస్థితి ఇందుకు భిన్నంగా వుంటుంది. ఈ విషయం వ్యవసాయ అధికారులకు కూడా తెలిసినా ప్రభుత్వమిచ్చే ప్రయోజనాలను అదను, అనువు లేని సమయంలో ఇస్తామంటుండడంతో ప్రభుత్వ లక్ష్యం అనుకొన్న మేర నెరవేరటం లేదు. వర్షాలు లేక బంగారం పండే భూములు కూడా నోళ్లు తెరుస్తుంటే వాటికి సంబంధించి జింక్ సల్ఫేట్‌ను సగం ధరకే ఇచ్చేందుకు వ్యవసాయాధికారులు సిద్ధమవటం అన్నదాతలకు అయోమయంగా మారింది. అప్పటికీ కొందరు ఈ అవకాశాన్ని వినియోగించుకొన్నా అందరికీ ఆ వెసలుబాటు కలుగలేదు. అలాగే పొగాకు, ప్రత్తి, చెరకు, మిరపలాంటి పంటలతో పాటు మినుమును కూడా ఇక్కడి రైతులు సాగు చేస్తుండగా మినుము విత్తనాలను తెచ్చి రైతులకిచ్చేందుకు ఏ అధికారి కూడా చొరవ చూపిన దాఖలాలు లేవు. ఇలా చెప్పుకుంటూ పోతే రైతుల అవసరాన్ని గుర్తించి మసలుకోలేని ప్రభుత్వాధికారుల సమర్థత పట్ల ప్రజల్లో చులకన భావం పెరుగుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి నడుచు

తొరవ 8వ పేజీలో



బోగోలులో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

తెలుగు "గిరీశుడు" ఎవరో?

తెలుగుదేశం పార్టీ స్థాపించిన పాతికేళ్ల ప్రస్థానంలో ఉదయగిరి శాసనసభా స్థానాన్ని ఒకే ఒక్కసారి నేరుగా గెలుపగా, అంతకు ముందు ఆ పార్టీతో పాటు మేకపాటి కుటుంబీకుల మద్దతుతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి

కావాలంటున్న కార్యకర్తలు

ఎమ్మెల్యే అయ్యారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానంలో ఘోర పరాజయం పాలవటంతో ఆ పార్టీలో అన్ని స్థాయిల నేతలు, కార్యకర్తల్లో నిస్పృహలు నెలకొన్నాయి. అయితే మిగిలిన చోట్ల పార్టీ కేడర్ ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళన పథంలో నడుస్తుంటే ఉదయగిరిలో ఆ ఊసే లేక పోవటంతో క్రింది స్థాయి 'దేశం' కార్యకర్తల్లో ధిక్కార స్వరాలు పెరుగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, మాదాల జానకిరాంలు ఇక్కడి దేశం నావకు చుక్కానిలా వుండగా, పార్టీ ఓటమి తర్వాత వారిలో తగిన చొరవ కానరావటం లేదన్న విమర్శలున్నాయి. ఉదయగిరి మండల దేశం నాయకుడు కంబాల నర్సింహారెడ్డి, కంభం విజయరామిరెడ్డి పని తీరుపై బహిరంగంగానే అసంతృప్తి వెళ్ల గక్కుతూ, అవసరమైతే ఆయనపై పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తూ పత్రికా ప్రకటన కూడా చేశాడు. ఇటీవల నెల్లూరులో జరిగిన దేశం కార్యవర్గ సమావేశంలో మర్రిపాడు, సీతారాంపురం మండల దేశం నేతలు ఉదయగిరి దేశం నాయకుడెవరో తేల్చి పార్టీ కేడర్‌కి సరైన దిశా నిర్దేశం చేసేలా చర్యలు తీసుకోవాలని పార్టీ పరిశీలకులకు కూడా ముఖాన కొట్టినట్లు చెప్పేశారు. ఈ పరిణామాలు చూస్తే నియోజక వర్గ నాయకత్వంపై ఉదయగిరి

తొరవ 7వ పేజీలో

జడ్పీలో ప్రమోషన్‌ల పరేషాన్

జిల్లా పరిషత్‌లో ఇటీవల జరిగిన బదలీలలో పలు లోటుపాట్లు చోటు చేసుకొన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జడ్పీ సిఇఓ పెంచలరెడ్డి పలువురు సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్లు ఇచ్చి పలు ప్రాంతాలకు మార్చి, రెండు రోజుల తర్వాత డిప్యుటేషన్‌పై జడ్పీలోనే నియమించడం చర్చనీయాంశమయ్యింది. ఈ వ్యవహారంలో జరిగిన లోపాయికారీ వసూళ్లలో గతంలో జడ్పీ ఆఫీసును గబ్బు పట్టించిన అటెండర్ బి.వి.రెడ్డి హస్తం వుందంటున్నారు. సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావుకు సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ ఇస్తూ కావలిలో పోస్టింగ్ ఇచ్చారు. ఆయన్ను మళ్లీ డిప్యుటేషన్‌పై నెల్లూరులో నియమించారు. కనిగిరి సూపరింటెండెంట్‌గా ప్రమోషన్‌పై పంపిన సీనియర్ అసిస్టెంట్‌ను కావలికి డిప్యుటేషన్ వేశారు. శ్రీదేవి అనే సీనియర్ అసిస్టెంట్‌కు ప్రమోషన్ ఇచ్చి జడ్పీ ఆఫీసులోనే సూపరింటెండెంట్‌గా వేశారు. నాయుడుపేటలోని లాడ్జీలో చీట్లాట ఆడుతూ పట్టుబడిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వడం వెనుక సిఇఓ, ఈ వుద్యోగుల మధ్య అటెండర్ కీలక పాత్ర వహించినట్లు గగ్గోలుగా వుంది. సిఇఓ కులాభిమానంతో గతంలో ఇక్కడ పని చేసిన అధికారులు తీసి ప్రక్కన పెట్టిన ఈ అటెండర్‌ను దగ్గర చేర్చుకొన్నట్లుంది. బదలీ లేకుండా జడ్పీ కార్యాలయంలోనే గత 20 ఏళ్లుగా పనిచేయడమే కార్యాలయంలో ఈ అటెండర్‌కున్న బలమేమిటో రుజువు చేస్తుంది. పిఎఫ్ గోల్మాల్, హౌస్ బిల్డింగ్ సొసైటీ వసూళ్లలో అక్రమాలకు పాల్పడిన అధికారిని సిఇఓ కులాభిమానంతో కొమ్ము కాస్తున్నారన్న విమర్శలున్నాయి. జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వక పోవడం, ఎస్సీ, ఎస్టీ అధికారులను సిఇఓ దూరంగా పెడుతుండడంపై అంతర్గతంగా అధికారులు కుతకుతలాడుతున్నారు. సిఇఓ, జిల్లా కలెక్టర్ రవిచంద్ర కోటరీలో సభ్యుడు కావడంతో ఈ వ్యవహారంలో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక జడ్పీ ఉద్యోగులు మల్లగుల్లాలు పడుతున్నారు.

సిఇఓ తప్పు చేస్తున్నాడు

పశువులకు మందుల్లేవు

జిల్లాలోని పశువైద్యశాలల్లో మందుల కొరత తీవ్రంగా వుంది. అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయింపులు పెంచినా ఈ శాఖను పట్టించుకొనే దిక్కులేదు. ఈ విషయమై శాసనసభలో నోరు పెకిలించే శాసనసభ్యులు లేకపోవడం పాడి పరిశ్రమకు కష్టాలొచ్చి పడ్డాయి. పశువులు, జీవాలకు తరచూ వచ్చే రోగాలకు వైద్యశాలల్లో మందులు లేక బయట కొనుక్కోమని చీటీలు వ్రాయడంతో పశు సంపదపై జీవించే సన్న, మధ్యతరగతి రైతాంగం వీటిని కొనుక్కోలేక పోతున్నారు. ఒక్కో వైద్యశాలకు తూతూ మంత్రంగా నెలకు వెయ్యి రూపాయలకు మందుల సరఫరా చేస్తున్నారు. వీటిలో అవసరమైన మందులు వుండవు. కనీసం కాటన్

బడ్జెట్ కోతే కారణం

కూడా వైద్యశాలల్లో అందుబాటులో లేకపోవడం గమనార్హం. సరఫరా చేసే నాసిరకం పొడర్లు తప్ప వ్యాక్సిన్, ఇంజక్షన్లు తక్కువగావడంతో తాము బయట కొనుక్కోమని చెప్పాల్సి వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. గతంలో తెలుగుదేశం పాలనలో జన్మభూమిలో వైద్యసేవలకు అదనంగా బడ్జెట్ కేటాయించి మందుల కొరత తీర్చగలిగారని రైతులంటున్నారు. మందులే కాకుండా పశువైద్యశాలల్లో డాక్టర్ల కొరత కూడా వుంది. ఏడాదికి రాష్ట్రంలో 160 మంది పశువుల డాక్టర్లు తయారవుతుండడం, వీరిలో సగం మంది విదేశాలకు వెళ్తుండడంతో వీరికి గిరాకీ ఎక్కువగానే వుంది.

జాలర్లకు చికున్ గున్యా

ఇందుకూరుపేట మండలంలోని మైపాడు మజరా కృష్ణా

తొరవ 7వ పేజీలో

గూడూరులో 'గున్యా' గోడు

గూడూరులో పారిశుధ్య పరిస్థితులు నానాటికీ క్షీణించి అంటు రోగాలతో జనం అల్లాడుతున్నారు. పూలతోట గిరిజనకాలనీ, అశోక్‌నగర్, వాలయానందపురం, అడివయ్యకాలనీ, ఎగువవీరారెడ్డి పల్లె, జనార్దనరెడ్డి కాలనీల్లో పారిశుధ్యం మరీ క్షీణించి దుర్గంధం వెదజల్లుతుంది. గూడూరు చెరువులో ఆక్రమణల తొలగింపులో భాగంగా కట్టను కొట్టేయడంతో చెరువులో వుండే పందులన్నీ ఊర్లోకి వచ్చి పడ్డాయి. మురికి కాల్వలను శుభ్రపరచి నెలలు గడుస్తుండడంతో వాటి పొట్టలు వగిలి రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. ఈ మురికిలో దోమలు బాగా పెరిగి రాత్రిళ్లు నిద్రను దూరం చేయడంతో పాటు వీటిమూలంగా చికున్ గున్యా జ్వరాలను అంటగడుతున్నాయి. గూడూరు పట్టణంలో 500 మందికి పైగా చికున్ గున్యా జ్వరాలతో బాధపడుతున్నా ఇటు మునిసిపల్ అధికారులుగాని, అటు వైద్య ఆరోగ్య శాఖాధికారులు దోమల నిర్మూలన చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తుంది.

దర్జాగా బికెనాల్ కబ్జా

కాదేదీ ఆక్రమణలకనర్హం అన్న

పట్టించుకొనే వారేరి?

చందంగా అది శ్మశానమైనా, నీటి పారుదల కాల్వ అయినా జాగా కన్పించిందా వేసేయ్ పాగా అంటూ కండబలం, పలుకుబడి కల్గినవారు ఆక్రమించేస్తున్నారు. పట్టణాలకే పరిమితమైన ఈ సంస్కృతి ప్రస్తుతం పల్లెలకూ పాకింది. ఇందుకూరుపేట మండలంలో ఉప్పు కాల్వే కదా ఆక్రమించేస్తే పోలా అనుకొని ఏకంగా జల రవాణాకు ఉపయోగిస్తుండిన అత్యంత ప్రాముఖ్యత కల్గిన బకింగ్‌హామ్ కెనాలునే కొందరు అందినకాడికి ఆక్రమించేసినా పట్టించుకొనే నాథుడే లేడు. కుడితిపాళెం, రాముడుపాళెం, మైపాడు ప్రాంతాల్లో కొందరు రైతులు బకింగ్‌హామ్ కెనాల్‌ను ఆక్రమించి గత ఐదేళ్లుగా యథేచ్ఛగా ఆక్వా సాగు చేస్తున్నారు. కంచే చేను మేసిందన్నట్లుగా బికెనాల్ సిబ్బంది కొన్ని చోట్ల ఆక్వా సాగుకు భూములను కౌలుకిస్తున్న విషయం ఆ శాఖ ఇటీవల విచారణలో సైతం వెల్లడయ్యింది. కుడితిపాళెం లాకుల వద్ద బికెనాల్‌కు చెందిన భూమిని చదును చేసి రొయ్యల గుంటలకు ప్రభుత్వ సిబ్బందే లీజుకిచ్చినట్లు ఇటీవల విచారణలో తేలటం పలువుర్ని ఆశ్చర్యంలో ముం

తొరవ 8వ పేజీలో

ఆక్రమణలపై వేటు

తోటపల్లిగూడూరు మండలం కోడూరు – ఈడూరు చెరువు ఆక్రమణల తొలగింపును 8తేదీ రెవెన్యూ, ఇరిగేషన్ అధికార్లు చేపట్టారు. ఈ ఆక్రమణలపై కోడూరు గ్రామానికి చెందిన రైతు అన్నదేవుల విజయమోహన్‌రెడ్డి హైకోర్టులో రిట్ వేయడంతో కదలిక వచ్చింది. రెండు దఫాలుగా నోటీసులు ఇచ్చినా ఆక్రమణదారుల్లో ఉలుకుపలుకు లేదు. తిరిగి హైకోర్టు హెచ్చరికతో రొయ్యల చెరువుల ధ్వంసం చేపట్టారు. తొలుత నుంచి రైతాంగం సాగునీరు, త్రాగునీరు కోసం చెరువును ఆధునీకరించాలని కోరుతూ వచ్చింది. దీనికోసం 7 కోట్ల నిధులు కూడా విడుదలైనాయి. ఆక్రమణలు ప్రతిబంధకంగా మారాయి.

కోడూరు - ఈడూరు చెరువుకు మోక్షం

విద్యుత్ అధికారులు ఏకంగా ఈ చెరువులో 800కు పైగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికార్ల నిర్లక్ష్యం కారణంగా ఈ ఆక్రమణలు రెట్టింపుగా మారిన తరుణంలో హైకోర్టు జోక్యంతో తొలగింపులు జరుగుతున్నాయి. అయితే ఈ తొలగింపులు పారదర్శకంగా లేవని రైతులు ఆరోపిస్తున్నారు. గుంటలను పూర్తిగా చదర పెట్టక పోవడం, విద్యుత్ స్తంభాలను తొలగించక పోవడం విమర్శలకు తావిస్తుంది. చెరువు ఎఫ్ఐఎల్ లెవల్ మార్కు చేసి మాచర్లవారిపాళెం, ఈడూరు వైపు నుంచి క్రమబద్ధంగా ఆక్రమణలు తొలగించాల్సిన అవసరముంది. ఈడూరు గ్రామానికి చెందిన తోటవల్లి గూడూరు బ్లాకు మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు చెరువు అలైన్‌మెంట్ మార్చి చెరువును ఆక్రమించుకోవడాన్ని రైతులు ఉన్నతాధికార్ల దృష్టికి తెచ్చారు. ఇవన్నీ సవరించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై వుంది.

నెల్లూరు వుబ్బులు

విశేషములు

నెల్లూరులో డెంగ్యూ

దేశ ప్రజలను గడగడలాడిస్తున్న డెంగ్యూ జ్వరం నెల్లూరు నగరంలోనూ కాలూనింది. కోటమిట్ట ప్రాంతానికి చెందిన నజీర్, అల్తాఫ్‌లకు ఈ జ్వరం సోకినట్లు డాక్టర్లు గుర్తించారు. నెల్లూరులో ఐదారేళ్ల క్రిందట డెంగ్యూ సోకి ఓ బాలుడు మరణించాడు. అప్పటి నుంచి ఏడాదికి ఐదారు కేసులు నమోదవుతున్నా, వైద్య ఆరోగ్య శాఖాధికారులు మాత్రం ఈ జ్వరమే ఇక్కడ లేదంటున్నారు. ఇప్పటికే నగరంలో వేలాది మంది చికున్ గున్యా జ్వరం సోకి తల్లడిల్లి పోతున్నారు. కేరళ నుంచి 11తేది నెల్లూరుకు వచ్చిన ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి మాత్రం తన సహజ సిద్ధ ధోరణిలో కార్పొరేషన్ ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం జరిపి నగరంలో డెంగ్యూ లేదని, చికున్ గున్యా మాత్రం వున్నట్లు చెప్పారు. కాని దోమల నివారణకు వీరింకా సమాయత్తం కాలేదు. కార్పొరేషన్ ఒకటవ డివిజన్ ఛేర్మన్ కత్తి శ్రీనివాసులు కుటుంబం మొత్తం గున్యా జ్వరాల బారిన పడింది. మేయర్ పులిమి శైలజ గారేమో నెల్లూరును రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లతో పోల్చుతూ గున్యా జ్వరాలు తక్కువగా వున్నాయని కితాబిస్తున్నారు. నెల్లూరు కార్పొరేషన్ అధికారులు, మేయర్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు డెంగ్యూ, గున్యా జ్వరాలు సోకితేగాని వీరిలో మార్పు వచ్చేట్లు లేదు.

వీధికెక్కిన పారిశుధ్య కార్మికులు

నెల్లూరు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులు 11తేది మెరుపు సమ్మెకు దిగారు. తమకు మూడు నెలలుగా ఇవ్వాల్సిన జీతాలు వెంటనే ఇస్తేనే విధులకు హాజరవుతామని హఠం పట్టారు. మేయరమ్మ తమకు జీతాలు చెల్లించేసినట్లు ప్రకటించడాన్ని తప్పు పట్టారు. ఇప్పటికే నగరంలో పారిశుధ్య పరిస్థితులు పూర్తిగా క్షీణించి వుండడంతో ఇన్‌ఛార్జి కమిషనర్ ధనుంజయరెడ్డి వెంటనే దిగివచ్చి రెండు నెలల జీతాన్ని సోమవారం ఇస్తానని, సరెండర్ లీవుల మొత్తాన్ని ఈ నెలాఖరుకు చెల్లిస్తామని కార్మికులకు హామీ ఇచ్చినా వారు ఒప్పుకోలేదు. ఏదో ఒక సమ్మెతో ఈ వారం పది రోజుల్లో కార్పొరేషన్ కార్యాలయానికి నాలుగు రోజులు తాళం పడడంతో పనిబడి ఇక్కడకు వెళ్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎస్పీ సురక్షితం

11తేది అర్ధరాత్రి సింగరాయకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్పీ సూర్యనారాయణ, ఆయన కుమార్తె, అల్లుడు స్వల్పంగా గాయపడ్డారు. ఒంగోలులో జరిగిన ఒక వివాహానికి ఎస్పీ కుటుంబం హాజరయ్యి నెల్లూరు వస్తుండగా, ఎస్కార్ట్ వాహనం ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ఎస్పీ వాహనాన్ని ఢీకొట్టింది. ఎస్కార్ట్ డ్రైవర్ గాయపడగా ఆయనకు సింగరాయకొండ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు.

బిజెపి నగరాధ్యక్షునిగా ఈశ్వరయ్య

బిజెపి నగర అధ్యక్షునిగా మాజీ కౌన్సిలర్ మంద్ల ఈశ్వరయ్య బాధ్యతలు స్వీకరించారు. ఉదయగిరి ప్రాంతానికి చెందిన ఈశ్వరయ్య నెల్లూరులో హత్యకు గురైన బిజెపి పట్టణాధ్యక్షుడు సిహెచ్ రామకృష్ణారెడ్డి శిష్యుడు. ఈశ్వరయ్య సతీమణి కామాక్షి నగరంలోని 29వ డివిజన్ కార్పొరేటర్. బక్కపల్చగా వుండే ఈశ్వరయ్య బిజెపికి బలమెలా తెస్తారో చూద్దాం.

రాజేశ్వరిపై దాడి

నెల్లూరు జ్యోతినగర్‌లో అత్తింటి ఆరళ్లను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా దీక్ష చేస్తున్న రాజేశ్వరిపై అత్త సునందమ్మ, ఆమె ప్రియుడు మోహన్‌చౌదరి 12తేది దాడికి తెగబడ్డారు. అత్తింట వున్న రాజేశ్వరిని, ఆమె తల్లిని రౌడీలను పెట్టి బయటకు ఈడ్చి పడేశారు. ఈ సందర్భంగా రౌడీలు వీరిద్దరిపై చేయి చేసుకొన్నారు. దీంతో చికిత్స నిమిత్తం పెద్దాస్పత్రిలో చేరారు. రాజేశ్వరికి న్యాయం చేస్తామన్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఆయన ఇష్ట సఖి భానుశ్రీ ఈ విషయాన్ని మర్చిపోవడం వల్ల సునందమ్మ, రౌడీలు, పోలీసుల సాయంతో రెచ్చిపోయింది.

దుబాయ్‌లో ఆత్మకూరు వాసి మరణం

ఆత్మకూరు సమీపంలోని వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాదర్ దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గతవారం మరణించారు. ఆయన మృతదేహం 14, 15తేదీల్లో దుబాయ్ నుంచి ఇండియా రావచ్చు. ఖాదర్ బాషకు ఒకటిన్నర సంవత్సరం క్రితం దుబాయ్ వెళ్లాడు.

ఐఎంఏకు కొత్త కార్యవర్గం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు శాఖ కార్యవర్గ ఎన్నికలు 4తేది జరిగాయి. అధ్యక్షునిగా డాక్టర్ వై.సంజీవ రావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్లు జి.అహల్యా దేవి, ఓ.వీరప్రతాప్, బి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా కెఎస్‌రాజు, కోశాధికారిగా పి.చంద్రశేఖర్‌ను ఎన్నుకొన్నారు. యాక్షన్ కమిటీ ఛేర్మన్‌గా డాక్టర్ పి.పెంచలయ్య అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ స్టడీస్‌గా ఎమ్వీ రమణయ్య వ్యవహరిస్తారు. డాక్టర్లంతా బిజీగా వుండడం వల్లనేమో ఐఎంఏ నేతృత్వంలో వుచిత వైద్య శిబిరాలు, ప్రతీ ప్రయోగ కార్యక్రమాలు బాగా తగ్గిపోయాయి.

అలరించిన కేతా ట్రస్ట్ కార్యక్రమాలు

నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రంలో కేతా అంకురు మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో 8తేది జరిగిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. ఉదయం ఎయిడ్స్‌పై ఓపెన్ ఫోరం 'ఆశ' కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వరాంజలి ఆర్కెస్ట్రా నేతృత్వంలో జరిగిన మెగా మ్యూజికల్ నైట్‌లో కాకినాడ, చెన్నైల నుంచి తరలి వచ్చిన గాయకులు శివప్రసాద్, రాములతో కలిసి స్థానికులు జయశ్రీ, అనూష, జావేద్, డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావులు పాటలు పాడి శ్రోతలను అలరించారు. అమరావతి హోటల్ అధినేత కృష్ణారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టిపి.భానురాజు, ఆడిటర్ శేషయ్యనాయుడు, తోట మనోహరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏకధాటిగా నడిపిన ఉప్పల కోటేశ్వర రావును అందరూ అభినందించారు.

శాసనమండలి

2వ పేజీ కొరవ

వుంటుంది. తుది జాబితా ఆ నెల 29తేది ప్రకటిస్తారు. ఓటర్లుగా చేరగోరే వారికి అందుకు సంబంధించిన పూర్తి వివరాలు www.ceoandhra.nic.in అనే వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి తతిమా రెండు జిల్లాలలో ఎవరెవరు బాసికాలు కట్టుకొంటున్నారో తెలియదు కానీ నెల్లూరు నుంచి మాత్రం ప్రధానంగా ముగ్గురి పేర్లు విన్పిస్తున్నాయి. విద్యానగర్ ఇంజినీరింగ్ కాలేజీల నిర్వాహకుడు, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి అన్న కుమారుడు నేదురుమల్లి భానుశేఖరరెడ్డి అందరి కంటే ముందు ఢంకా మ్రోగించాడు. జనార్దనరెడ్డి రాజకీయ ప్రాభవానికి తెరవెనుక నుంచి తాను చేసిన కృషి ఎంతో వున్నప్పటికీ, తనకు మాత్రం చిన్నపాటి అవకాశం రావడం లేదన్న అసంతృప్తి ఆయన అన్న పద్మనాభరెడ్డిలో వుంది. ఎన్నోసార్లు ఎన్నో రూపాలలో రాజకీయంగా వెలుగులోకి రావడానికి ఆయన ప్రయత్నించినా ఫలించలేదు; అదే అసంతృప్తి ఆయన కుమారులలో కూడా వుంది. భానుశేఖరరెడ్డి రంగ ప్రవేశం ఈ నేపథ్యంలోనిదే.

కుట్టి కాలేజి నిర్వాహకుడు లతీఫ్ కుట్టి కూడా ఈ నియోజక వర్గం నుంచి పోటీకి ఉబలాట పడుతున్నాడు. తన కాలేజీలో చదివిన విద్యార్థులే వేల సంఖ్యలో వున్నారని; వారందరి సహకారం లభిస్తే తనకు విజయావకాశాలు పుష్కలం అని ఆయన అంచనా. జన విజ్ఞాన వేదిక నిర్వాహకుడు బాలసుబ్రహ్మణ్యం మరొక ప్రక్క గోదాలో దిగారు. యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తున్నది.

ఉపాధ్యాయుల నియోజక వర్గం నుంచి సంఘమిత్ర కాలేజి ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి అందరికంటే ముందు వరుసలో నిల్చుని వున్నాడు. పిఠిటిలు, హెడ్ మాస్టర్లు, కాలేజి లెక్చరర్ల వంటి సంఘాలు చాలానే ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నాయి. ఆ ధైర్యంతో రవీంద్రారెడ్డి మూడు జిల్లాలలోను ఓటర్లను చేర్పించే బాధ్యత నెత్తిన వేసుకుని రాత్రింబవళ్లు తిరుగుతున్నారు. ఓటర్లు కాలోయీ టీచర్లం దరినీ ఒక రౌండ్ వ్యక్తిగతంగా కలిసి ఓటు అడిగే పని కూడా పూర్తి చేశాడట. సాధారణంగా ఈ వియోజక వర్గంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులే ఎన్నికొతూ వుండేవారు ఇదివరకు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఉపాధ్యాయ సంఘాలలో సభ్యులకంటే, ఇతరత్రా వుండే ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల సంఖ్య బాగా పెరిగిపోయింది. అందువల్ల ఇదివరకటి వలె ఉపాధ్యాయ సంఘాల ప్రభావం వుండక పోవచ్చునని ఒక అంచనా. అయినా వారు వదలి పెట్టరు కదా? యుటిఎఫ్ తరపున అఖిల భారత టీచర్ల సంఘం నాయకుడు రామిరెడ్డిని పోటీలో నిలబెట్టబోతున్నారట. ఎపిటిఎఫ్ తరపున శ్రీనివాసరాజు అనే ఉపాధ్యాయుడిని రంగంలోకి దించుతున్నారు.

టీచర్ల స్థానానికి తిరుపతికి చెందిన వారు చాలా మందే కసరత్తు చేస్తున్నట్లు కన్పడుతున్నది. యూనివర్శిటీ వున్నచోటు కాబట్టి ఆ సందడి.

మండలి ఏర్పాటు ఒక రూపం సంతరించుకునే సమయానికి ఇంకెంత మంది అభ్యర్థులు తయారౌతారో చెప్పలేము. రాజకీయ పార్టీలు మాత్రం ఈ విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేకున్నాయి. బిజెపి వరకు పట్టభద్రుల స్థానం నుంచి అభ్యర్థిని నిలబెడుతున్నదట. పాత రోజులలో ఈ స్థానం వారి గుత్తసొత్తుగా వుండేది. సిపిఎం అటువంటి ఆలోచన చేస్తున్నట్లు కన్పించడం లేదు. కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిని నిలబెట్టాలనే సూచన ముఖ్యమంత్రి వరకు వెళ్లినట్లు వినికిడి. ఎమ్మెల్యేలు వున్నారు కాబట్టి, వారి వారి నియోజక వర్గాలలో ఓటర్ల బాధ్యత అప్పచెప్పి, పార్టీ అభ్యర్థిత్వాలు అనధికారికంగా ప్రకటిస్తే పట్టభద్రుల స్థానాలు స్వంతం చేసుకోవచ్చు అని ఒక వర్గం వాదిస్తున్నది. అయితే పార్టీ గుర్తింపు లేని ఎన్నికలలో ఆ ప్రయత్నం చేసి, ఒకవేళ ఓటమి ఎదురైతే అనవసర నింద పడుతుంది కదా అని మరొక వర్గం భావిస్తున్నది.

శాసన మండలి ఎన్నికలు ఏప్రిల్ నెలాఖరులో గానీ జరిగే అవకాశాలు లేవు.

ఈనాడు

మొదటి పేజీ కొరవ

వారెంత జీతం అడిగితే అంత ఇచ్చి తీసుకోమని చెప్పాడట. ఒక రిపోర్టర్‌కు పదివేల జీతం వస్తూ వుంటే, మీరు పాతికవేలు ఇస్తామని చెప్పండి; అంత జీతం భరించగలమా, లేదా అన్న సంగతి చూడవద్దు. ఒకవేళ జీతాలు ఎక్కువకాలం ఇవ్వలేక పోతే, అప్పుడు తగ్గిద్దాం. ఆ దశలో ఆ ఉద్యోగి మళ్లీ వెళ్తే ఈనాడులో చేర్చుకోరు కాబట్టి, జీతం తగ్గించినా మన దగ్గర పని చేయక తప్పదు. అందువల్ల ఏ మాత్రం ఆలోచించకుండా ఎందరు ఈనాడు నుంచి బయటకు వస్తే అందరినీ తీసుకోండి అన్నది ముఖ్యమంత్రి ఆదేశం. ఒక్కసారిగా కీలక స్థానాలలో పనిచేసే వారందరినీ బయటకు రప్పిస్తే, ఈనాడు నిర్వహణ కుప్పకూలి పోతుందన్నది ఆయన వ్యూహం.

రామోజీరావు ప్రధాన ఆదాయవనరు అయిన మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థను చెప్ప తీయడానికి ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కడప జిల్లాకి చెందిన రిజిస్ట్రార్ ఒకరు గవర్నర్ వేలగోపాలరెడ్డి సహకారంతో తప్పులు వెతికి, నోటీసులు ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా ఆదాయపు పన్ను ఇబ్బందులు పెట్టించాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అట. ఇప్పటికే రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి మార్గదర్శికి ఒక నోటీసు వీరిందని కూడా చెప్తున్నారు.

బౌటర్‌రింగ్ రోడ్డు సమీపంలో రామోజీరావుకు వున్న మూడు వందల ఎకరాలను శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణం కోసం సేకరించేందుకు హడా రంగం సిద్ధం చేస్తున్నది. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ భూమిని సేకరిస్తే, రామోజీరావుకు కోలుకోలేని నష్టం వస్తుందన్నది ముఖ్యమంత్రి ఆలోచన అట. రామోజీ ఫిల్మ్ సిటీలో అక్కడక్కడా వున్న సీలింగ్, అసైన్‌మెంట్, ప్రభుత్వ భూములను వెనక్కు తీసుకోవాలని, అందుకోసం విస్తృత స్థాయి సర్వే నిర్వహించాలని రెవెన్యూ యంత్రాంగంపై ఒత్తిడి వస్తున్నది. అయితే కలెక్టర్‌తో సహా ఏ రెవెన్యూ వుద్యోగి కూడా అందుకు సాహసించలేక పోతున్నాడు. ఈనాడు వంటి పత్రిక మీద కక్ష సాధింపుతో సడిచే పనులలో తాము భాగస్వాములం అయితే, రేపు ప్రభుత్వం మారినప్పుడు తమనెవరు ఆదుకొంటారని వారు భయపడుతున్నారు.

ఒక పత్రిక పైన, దాని యాజమాన్యం పైన ఈ స్థాయిలో దాడికి సమకట్టడాన్ని ప్రజాస్వామ్య వాదులు మాత్రం జీర్ణించుకోలేక పోతున్నారు. పత్రికా స్వాతంత్ర్యం పైన ఇంత పచ్చిగా దాడికి తెగబడిన రాజకీయవాది దేశంలో మరెవరూ లేరు. ఎమర్జెన్సీ సమయంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పైన ఇందిరమ్మ ఇదే ధోరణిలో విరుచుక పడ్డారు. ఇన్నేళ్ల తర్వాత ఆ పుణ్యం రాజశేఖరరెడ్డి సంపాదించుకొంటున్నారు.

కాంగ్రెస్‌లోని ఒక వర్గంతో సహా, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలలో ఈ ధోరణిని నిరసిస్తున్నాయి. ప్రతిఘటిస్తున్నాయి. విచిత్రంగా పాత్రికేయ సంఘాలు కానీ, ప్రముఖ పాత్రికేయులు కానీ, సహచర పత్రికలు కానీ ఎటువంటి స్పందనా చూపడం లేదు. పాత్రికేయ సంఘాలను నడిపేవారు ప్రభుత్వ ఆశ్రయంతో లాభపడడం అనే దుష్ట సాంప్రదాయానికి చంద్రబాబు హయాంలో నాంది పడింది. ప్రెస్ అకాడమీ వంటి సంస్థలను ఎరగా వేసి పాత్రికేయ సంఘాలను ఆకట్టుకునేవాడు చంద్రబాబు. ముఖ్యమైన పాత్రికేయులకు, సంఘం నాయకులకు పైరవీ అవకాశాలు ఇచ్చేవాడు. వాటిని అడ్డం పెట్టుకుని బదలీలు, మైనింగ్ లీజులు, కాంట్రాక్టు పనులతో రాబడి పొందేవారు. ఆ తప్పుడు పోకడ ఇప్పుడూ యథాప్రకారం కొనసాగుతున్నది. దానితో ఈ కోవకు చెందిన వారెవరూ ప్రభుత్వానికి కోపం తెప్పించే ప్రకటన కూడా ఇవ్వలేని బలహీన స్థితికి దిగజారి పోయారు. ముఖ్యమంత్రి, మంత్రుల ప్రాపకం కోసం సెక్రటరియేట్ గోడల మీద బల్లుల వలె బ్రతకడం అలవాటు చేసుకున్నారు. పత్రికా రంగం మీద ప్రభుత్వం ప్రత్యక్ష దాడికి దిగుతున్నా స్పందన చూపలేక పోవడానికి కారణం అదే.



10వ వర్ధంతి

మా ఇంటి దీపం అయిన "గౌస్‌జాన్‌బేగం'ను మరుపలేకున్నాము.

షేక్ గౌసజాన్ బేగం
జననం : 1.5.1956
మరణం : 24.10.1996

భర్త: మీహూబూబ్ బాషా,
కలిచేడు
మరియు కుటుంబ సభ్యులు

అద్దెకు ఇవ్వబడును

కాలేజ హాస్టల్స్, లేడీస్ హాస్టల్స్, నర్సింగ్ స్కూల్స్, ఇన్స్టిట్యూట్స్‌కు కావలసిన అన్ని వసతులతో ఆర్టీసి బస్టాండ్ సమీపంలో, టెక్మిట్ట నలందా అపార్ట్‌మెంట్ ప్రక్కన, 8 డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ ఉన్న భవనం అద్దెకు ఇవ్వబడును.

సంప్రదించండి
2309199, 2326330, 93471 00725

మందుల్లేవు

5వ పేజీ తొరవ

పురం మత్స్యకార్మికులు చికున్ గున్యా వ్యాధి కోరల్లో చిక్కుకున్నారు. గత నాలుగైదు రోజులుగా సుమారు 50 మంది వరకు జాలర్లు ఈ జబ్బు వాతన పడి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొందరు జాలర్లు నెల్లూరులోని ఆస్పత్రుల్లో మరికొందరు మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఇంకా కొంతమంది మైపాడులోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేరారు. సముద్రంలో వేటకు వెళ్లి జీవనం సాగించే వీరికి మాయదారి చికున్ గున్యా సోకడంతో ఇళ్లు గడవడమే కష్టంగా మారింది. సమీపంలోనే మైపాడు పిహెచ్‌సి వున్న పటికీ వారు వైద్యం కోసం నెల్లూరు వెళ్లాల్సి రావడంతో వీరంతా ఇబ్బందుల్లో కూరుకపోయారు. ఇటీవల మైపాడు పిహెచ్‌సి వైద్యాధికారి ఖాదర్‌వలి కృష్ణాపురంలో చికున్ గున్యాపై ఒక అవగాహన సదస్సు నిర్వహించినప్పటికీ ఫలితం కన్పించ లేదు. జిల్లా అధికారులు తీర ప్రాంతంలో ఈ వ్యాధి విజృంభించక ముందే చర్యలు చేపడితే బాగుంటుంది.

ఉదయగిరి దశ తిరగనుందా?

జిల్లాలో విసిరేసినట్లుండే మారుమూల ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గమంటే పాలకులు, అధికార్లకు చిన్నచూపు వుందనేది ఇక్కడి ప్రజల ప్రగాఢ విశ్వాసం. అయితే చేసేదేమీ లేక బ్రతుకు దెరువుకు వలస బాటపట్టే ప్రజలున్న ప్రాంతాల్లో ఉదయగిరి ప్రజలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సంపాదించుకొన్నారు. అన్ని రంగాల్లో దగా పడ్డదని అన్ని రంగాల వారు భావించే పాలమూరు ప్రజలకు ఉదయగిరి వారికి దగ్గరి పోలిక వుందని కూడా విశ్లేషకుల అభిప్రాయం. అయితే దాన్నాళ్ల తర్వాత పరిపాలనాధికారైన జిల్లా కలెక్టర్ రవిచంద్ర, ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో వెనుకబడ్డ ప్రజల కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలతో పాటు పరిశీలకుల దృష్టినీ ఆలోచింప చేసే విధంగా వుంది. గత కలెక్టర్లకు భిన్నంగా రవిచంద్ర హయాంలో ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలున్నారనే సంగతి ఉన్నతాధికారులు కూడా గుర్తిస్తున్నారనే అభిప్రాయాన్ని మెజారిటీ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పరిపాలనా రంగంలో కీలకమైన అధికార, పాలక వర్గాలు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎంత శుభ ఫలితాలొస్తాయో ఇటీవల మొదలైన పలు కార్యక్రమాలు నిదర్శనంగా వున్నాయి. ఈ కోవలో సోమవారం జరిగిన ఉదయగిరి నియోజక వర్గ ప్రజా విజ్ఞప్తుల దినంలో జిల్లా కలెక్టర్, ఇతర విభాగాల జిల్లా అధికారులు, ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరు మండలాల్లోని ప్రజలు వారి దృష్టికి తెచ్చిన అనేక సమస్యల పరిష్కారానికి నిర్దేశిత లక్ష్యం కూడా నిర్ణయించారు. మూడు నెలల తర్వాత ఇదే ప్రదేశంలో ప్రజా విజ్ఞప్తుల దినం జరిపి ప్రజలిచ్చిన సమస్యలకు తగు పరిష్కారాలలో సంసిద్ధంగా వుంటామని జిల్లా కలెక్టర్ రవిచంద్ర బహిరంగంగా ప్రకటించారు. అయితే రాజకీయ కోణంలో చూస్తే అధికార కాంగ్రెస్ వాదుల కంటే తమ పనులు కాక నానాయాతనలు పడుతున్న ప్రతిపక్ష తెలుగుదేశం లాంటి పార్టీల కార్యకర్తలకు ఇలాంటి కార్యక్రమాలు మరింత సదవకాశంలా మారాయనికూడా బాధిత వర్గాల నుంచే కాక విశ్లేషకుల నుంచి కూడా దృఢాభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఏదేమైనా ఏ రాజకీయ పార్టీ వారైనా అందరూ ప్రజాస్వామ్యంలో భాగస్వాములే కాబట్టి అందరి సమస్యలకు సముచిత పరిష్కారం కనుగొనగల్గితే అంతకంటే ఎవరైనా కోరుకునేదేముంటుంది.

ముమ్మరంగా పొగాకు నాట్లు

వరి పంట సాగులో ప్రఖ్యాతి గాంచిన జిల్లాలో వాణిజ్య పంటగా వున్న వర్జీనియా పొగాకు సాగు కూడా విస్తారంగా వుంది. మర్రిపాడు మండలం దిసి పల్లి, కలిగిరి మండల కేంద్రాల్లో భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ నెలకొల్పిన పొగాకు వేలం కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఇప్పుడు పొగాకు నాట్లు ముమ్మరంగా చేపట్టారు. నిన్న మొన్నటి వరకు ఏటా నిర్వహించే పొగాకు బ్యారెన్‌ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ఈ రెండు వేలం కేంద్రాల్లోనే జిల్లాలోని పొగాకు రైతులు పూర్తి చేసుకొన్నారు. ఎగుమతి ఆర్డర్లు గమనంలోకి తీసుకొని నిర్ణయించే పొగాకు కొనుగోలు లక్ష్యం కూడా పొగాకు బోర్డు ఈ ఏడాది ఆశాజనకంగానే ప్రకటించాలి. అయితే అనధికార బ్యారన్‌ల అక్రమ బద్ధీకరణకు ఉపకరించే సేల్ పర్మిషన్ వ్యవహారాల్లో సంబంధిత అధికారులు కొందరు చేతివాటం చూపుతున్నారన్న విమర్శలున్నాయి.

సిఎంకిష్టం

మొదటి పేజీ కొరవ

త్వంలో కానీ, అధిష్టాన వర్గంలో కానీ ముఖ్యమంత్రిని ప్రశ్నించగలిగిన వారు, పేచీ పెట్టగలిగిన వారు ఎవరూ లేరు. ఆ పరిస్థితే వుంటే, ఈపాటికి ఆయన రాజీనామాకు ప్రతిపక్షం నుంచి కంటే, స్వపక్షం



వెంకటగిరిలో వికలాంగుల బహుళ ప్రయోజక శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, వేదికపై మునిసిపల్ ఛైర్మన్ అల్లం చంద్రమోహన్, కలెక్టర్ రవిచంద్ర వున్నారు.

నుంచే తట్టుకోలేని ఒత్తిడి వచ్చి వుండేది. అయితే పార్టీలోపల దీనిపై తీవ్ర స్థాయిలో నిరసన ధ్వనులు విన్పిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఆంతరంగికులు కూడా పెదవి విరుస్తున్నారు.

రెండు రోజుల చీకాకు

గౌరు వెంకటరెడ్డి కేసులు సుప్రీంకోర్టు తీర్పు వెలువడే సమయానికి ముఖ్యమంత్రి సెక్రటరియేట్‌లో అధికారుల సమావేశం నిర్వహిస్తున్నారు. పేషీ కార్యదర్శి అక్కడకే వచ్చి, విషయం చెవిన వేశారు. ఆ వార్తకు ముఖ్యమంత్రి పెద్దగా స్పందన చూపలేదు. తొందరతనంతో, హడావుడిగా ఏ పని చేసినా ఇదే జరుగుతుంది; అయినా ఏమౌతుంది; రెండు రోజులు పత్రికలు వాళ్ల ఇష్టం వచ్చినట్లు వ్రాస్తారు. వ్రాసుకోనివ్వండి, వ్రాయడం మానేసిన తర్వాత జనం కూడా దాన్ని మర్చిపోతారు, మనమేమీ పట్టించుకోనవసరం లేదు అన్నారట ముఖ్యమంత్రి. ఆయన ఈ సమస్యను ఇంత తేలికగా తీసి పారేయడం చూసి, ఎంతో దీన పడనంతో వార్త మోసుకొచ్చిన కార్యదర్శి, ఆ సమావేశంలో వున్న తతిమా అధికారులు నివ్వెర పోయారు.

తెలుగు గిలీశుడు

5వ పేజీ కొరవ

దేశం శ్రేణుల్లో పెరుగుతున్న అసహనం తిరుగుబాటుకి దారితీయవచ్చన్న అనుమానాలు కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. మరో రెండున్నరేళ్ల పాటు ఎటువంటి ప్రత్యక్ష రాజకీయ ఎన్నికలు కూడా లేకుండగా కేవలం పార్టీ పట్ల అంకిత భావంతో కుప్పకూలిన ఉదయగిరి దేశం సౌధాన్ని నిస్వార్థంగా పేర్చి కూర్చి పునర్నిర్మించే పనికి కంభం, మాదాలలు కాకుండా వేరెవరైనా పూనుకొంటారా అన్న దిశగా కూడా చర్చలు సాగుతున్నాయి. అటువంటి వ్యక్తి కోసం అన్వేషిస్తున్నారు.

స్వర్ణభారత్ ట్రస్ట్

స్వర్ణభారత్ ట్రస్ట్ మరియు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో

యువ న్యాయవాదులకు శిక్షణ మరియు ఉచిత న్యాయ సలహా శిబిరం

వెంకటాచలం స్వర్ణభారత్ ఆవరణలో

అక్టోబరు 14,15 తేదీలలో(శని, ఆదివారం)

'యువ న్యాయవాదులకు శిక్షణ'

ప్రారంభకులు

శ్రీ జస్టిస్ **జె. చలమేశ్వర్** గారు,
హైకోర్టు న్యాయమూర్తులు

పాల్గొనువారు

శ్రీ జస్టిస్. **జి.రఘురామ్** గారు
రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

శ్రీ జస్టిస్ **డి.ఆర్.ఎస్ వర్మ** గారు
రాష్ట్ర హైకోర్టు ఉచిత న్యాయ సలహా సంఘం అధ్యక్షులు

శ్రీ జస్టిస్ **టి.గోపాలక్రిష్ణ** గారు
రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

శ్రీ జస్టిస్ **పద్మనాభం**
జ్యుడిషియల్ ఎలక్ట్రిసిటి అపిలేట్ ట్రిబ్యునల్ సభ్యులు

శ్రీ ఎన్.ఆర్.ఎల్.నాగేశ్వరరావు
జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి

శ్రీ ఎ.నరసింహారెడ్డి
ఆం.ప్ర. బార్ కౌన్సిల్ అధ్యక్షులు

శ్రీ ఎల్.నాగేశ్వరరావు
కేంద్ర మాజీ అదనపు సొలిసిటర్ జనరల్

శ్రీ సి.నాగేశ్వరరావు
ఆం.ప్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్

శ్రీ పద్మనాభరెడ్డి.సి
హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి

శ్రీ. చింతా శ్రీరామమూర్తి
నెల్లూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులు

శ్రీమతి **బి.టీపావెంకట్,**
ట్రస్టీ, స్వర్ణభారత్ ట్రస్ట్

అక్టోబరు 15 ఆదివారం ఉ॥ 10గం॥

'ఉచిత న్యాయ సలహా శిబిరం'

ప్రారంభకులు

శ్రీ జస్టిస్. **పి.వెంకటరామిరెడ్డి** గారు
సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు

విశిష్ట అతిథి

శ్రీ జస్టిస్. **ఎమ్.ఎన్. రావు** గారు
మాజీ ప్రధాన న్యాయమూర్తి,
హిమాచలప్రదేశ్ హైకోర్టు

అధ్యక్షులు

శ్రీ జస్టిస్. **డి.ఆర్.ఎస్.వర్మ** గారు
రాష్ట్ర హైకోర్టు ఉచిత న్యాయ సలహా సంఘం అధ్యక్షులు

గౌరవ అతిథులు

శ్రీ **ఎం.వెంకయ్యనాయుడు** గారు
రాజ్యసభ పిటిషన్స్ కమిటి అధ్యక్షులు

శ్రీ **కాకాని గోవర్ధన్‌రెడ్డి**
జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు

శ్రీ **రవిచంద్ర IAS**
జిల్లా కలెక్టర్

శ్రీ ఓంకార్
ప్రముఖ సినీ రచయిత, వ్యాఖ్యాత, నటులు

రైతులు, గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమములో పాల్గొని
వివిధ సమస్యలపై ఉచిత న్యాయసలహాలు పొందగలరు.

వీధి కూడళ్లు - దిష్టి నీళ్లు

వి.సునీత సైదాపురం

* వీధి కూడళ్లలో పోసే చిన్ని' తాళితే ఏమైనా అవుతుందా?

"దిష్టి నీళ్లు" భూమిలోకి యింకిన తర్వాత తాళ్కినా ఏమీ కాదు!

వి.శకుంతల నెల్లూరు

* ఉత్తర వాయువ్యంలో మ్యాన్‌హోల్ వుంది. అయన ఆరోగ్యం బాగా లేదు. ప్రతి దానికీ విసుగు, కోపం.

దక్షిణంగా వదలిన ప్రహరీని పూర్తి చేసి ఉత్తర వాయువ్యం మ్యాన్‌హోల్‌ని తొలగించండి. పరిస్థితులు చక్కబడుతాయి.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 6532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

బి.గిరీశ్వరరావు నెల్లూరు

* ఇంటి చుట్టూ ఎత్తు మేడలున్నాయి. ప్లాను పంపిస్తున్నాను.

ప్లాను ప్రకారం అన్ని మేడల మూలలు మీ యింటి మూలల్ని చూస్తున్నవి. అందువల్ల 'కోణాకృతి దోష' వేధ మీ యింటిని పీడిస్తుంది. మూల గోడల్ని అర్ధచంద్రాకృతిలో మలిపించండి.



నెల్లూరు ఇందిరాభవన్‌లో హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఇందిరాభవన్ కార్యదర్శి బాలసుధాకర్. ప్రక్కన కార్పొరేటర్ చక్రవర్తి, ప్రదర్శన నిర్వాహకుడు రవి వున్నారు.

సి.హెచ్.అరుణ నెల్లూరు

* ఆగ్నేయం సెప్టిక్ ట్యాంకు వుంటే ఎలాంటి ప్రభావాలుంటాయి?

స్త్రీ వ్యాధి, ఆర్థిక సమస్యలు, కుమారుల చెడు ప్రవర్తన, యజమానికి అనారోగ్యం కలుగుతాయి.

పి.శ్రీనివాసులు కడప

* ప్రహరీ గోడలు ఏ వైపున వదల వచ్చు? లేదా ఎత్తు తగ్గించవచ్చు?

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు

సంప్రదించండి

ఫోన్: 0861-6527494

e-mail: svsumangalinks@yahoo.com

ప్రహరీలు స్థలంలో గాని, మిద్దె వైపు గాని ఏ విధంగానూ వదలకూడదు. తూర్పు, ఉత్తరాల్లో 3 అడుగులు పడమర, దక్షిణాల్లో 3.5 అడుగులు వుండేలా చూసుకోవాలి.

గున్నా గోడు

5వ పేజీ కొరవ

చెత్తింది. కుడితిపాళెం, మైపాడు, రాముడు పాళెం ప్రాంతాల్లో సుమారు వంద ఎకరాల వరకు బకింగ్‌హామ్ కెనాల్ ఆక్రమణల పాలయ్యింది. గత ఐదేళ్లుగా ఈ విషయం తీరప్రాంతంలో గగ్గోలుగా వున్నప్పటికీ బికెనాల్ అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లయినా లేదు. మైపాడు సమీపంలో ఈ కాల్వకు ఇరువైపులా కొందరు స్థానికులు దాదాపు 50 ఎకరాల వరకు ఆక్రమించి రొయ్యలసాగును చేస్తున్నారు. రాముడుపాళెం వద్ద ఈ కాల్వను కొందరు రైతులు ఆక్రమించి గతంలో కోట్లాది రూపాయలను కొల్లగొట్టారు. బికెనాల్, సముద్రతీరం మధ్యలో గల స్థలాన్ని సైతం కొందరు స్థానికులు ఆక్రమించి రొయ్యల సాగు చేపట్టి లక్షలాది రూపాయలను ఆర్జించిన సంగతి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ ఏకైక జలమార్గంగా భాసిల్లిన ఈ బకింగ్‌హామ్ కాల్వ రెండువైపులా పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురికావడంతో ఎంతో ఎత్తుగా వుండే ఈ కాల్వ కట్టలు సైతం మాయమై పోయాయి. సుమారు నలభై అడుగుల మేర వుండే కాల్వ వెడల్పు సగానికి కుంచించుక పోయింది. ఆక్రమణలతో ఆ కాల్వ కాస్తా ప్రస్తుతం చిన్న నీటి పారుదల కాల్వగా తయారయ్యింది. మైపాడు వద్ద బికెనాల్‌కు ఇరువైపులా గల రొయ్యల హేచరీల యజమానులు బరితెగించి కాల్వకు అడ్డంగా పైపులు ఏర్పాటు చేసి పకడ్బందీగా కట్టలు పోసి రాకపోకలకు వీలుగా ఏకంగా రోడ్లు నిర్మించుకున్నారు. ధన బలం, రాజకీయ పలుకుబడి పుష్కలంగా వున్న కొందరు హేచరీల నిర్వాహకులైతే బికెనాల్‌కు అడ్డంగా పైపులు వేసి శాశ్వత ప్రాతిపదికన పుట్‌పాత్ బ్రిడ్జీలనే ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని చోట్లయితే అక్రమంగా తూములు నిర్మించారు. దీంతో వరద సమయాల్లో ఈ కాల్వ ద్వారా సముద్రం చేరాల్సిన వరద ప్రవాహానికి అవరోధమేర్పడి పరిసర గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఒకే ప్రాంతంలో మూడు పెద్ద హేచరీలు వెలిశాయి. ఈ ప్రాంతంలోనే కాల్వ రెండు వైపులా ఆక్రమణల పాలయ్యింది. కొందరు ఆక్వా రైతులు తమ రొయ్యల గుంటల్లోని విషపూరిత నీటిని బికెనాల్‌లోకి వదిలేస్తుండడంతో ఇందులోని నీళ్లు కలుషితమై పోయాయి. కొన్ని ఆక్వా కంపెనీలు అక్రమంగా హేచరీలు, రొయ్యల గుంటల నిర్మాణం కోసం ఇక్కడ వుండే షెల్టర్ బెల్టు, రిబ్బన్ ఫారెస్ట్‌లను సైతం అక్రమంగా నరికేస్తున్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తీరప్రాంత గ్రామాలకు రక్షణ కరవై పోతోంది.

ఏటి మల్లన్నలు ముందుకు ఓటి మల్లన్నలు వెనక్కి!

రాజకీయాల్లో ఎప్పుడేమి జరుగుతుందో, పదవీకాంత ఎవరి తలుపు తట్టి రాజభోగాలనందిస్తుందో చెప్పటం పేరు మోసిన జ్యోతిషులకు కూడా అలివయ్యే పనికాదు. ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎమ్పీటీసి, జడ్పీటీసి ఎన్నికల్లో ఈ అక్షరసత్యం మరోసారి అందరికీ స్ఫురణలో కొచ్చింది. ఉదయగిరి నియోజక వర్గంలో పరిస్థితిని సింహావలోకనం చేసుకొంటే ఎన్నికల ఏరు దాటిన ఏటి మల్లన్నలు, ఆ ఛాన్సు మిస్సయ్యిన ఓటి మల్లన్నలు లెక్కకు మించే వున్నారు. మండలాల వారీగా చూస్తే మేకపాటి కుటుంబీకులు ప్రాతినిథ్యం వహిస్తున్న మర్రిపాడు మండలంలో ఇందుకు తగ్గ పోలిక వుంది. పుష్కరకాలం పాటు మేకపాటి కుటుంబీకులతో సాంగత్యం నెరపిన టివిఎస్ రాజా ఐదేళ్ల క్రితం జరిగిన స్థానిక ఎన్నికల్లో చెంచలబాబుయాదవ్ తన స్థానాన్ని ఆక్రమించటంపై ఆగ్రహించి విపక్షంలో చేరిపోయారు. అంతే విచిత్రంగా అందరూ చూస్తుండగానే మళ్లీ తమ గురుదేవుల పంచన చేరి స్థానికేతరుడైనా మర్రిపాడు జడ్పీటీసిని, తద్వారా జిల్లా పరిషత్ ఉపాధ్యక్ష పదవిని సాధించుకోగలిగారు. సుమారు దశాబ్ద కాలం పాటు తిరుగులేని రాజకీయం నెరపిన సీతారాంపురం మండల నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పిసి అల్లూరు రాజు, వింజమూరులో గణపం బాలకృష్ణారెడ్డి, ఉదయగిరిలో సికిందర్, షబ్బీర్, షమ్మీ లాంటి నేతలు ఓటమి భారంతో తాత్కాలికంగానైనా తెరమరుగు కాక తప్పలేదు. అదేవిధంగా సీతారాంపురంలో చింతంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వరికుంటపాడులో భోగినేని శ్రీనివాసులు నాయుడు, చంద్ర ఉమామహేశ్వరరావు, వింజమూరులో తిప్పిరెడ్డి నారపరెడ్డి, మర్రిపాడులో ఆర్ఆర్‌కె రెడ్డి, కోనంకి శ్రీనివాసులునాయుడు, వల్లూరు సుబ్బారెడ్డి, కె.మధుసూధన్‌రెడ్డి, ఊరిబిండి పెంచలరెడ్డి, దుత్తలూరులో బాణా నాగేశ్వర రెడ్డి, తదితర నేతలు తమకంది వచ్చిన విజయ సోపానాల ద్వారా హీరోలై రాజకీయ పెత్తనానికి పోటీ పడుతున్నారు. ఎన్నికల రాజకీయాలు చేతకాని వ్యక్తులు ఈ పరిణామాలనంతరం తమ భవిష్యత్తే మిటో అర్థంకాక అగమ్య గోచరంగా అవకాశాల కోసం గోడ మీది పిల్లివాటంగా వున్న విషయమై ఉదయగిరి నియోజక వర్గంలో రచ్చబండ చర్చలు సైతం జరుగుతున్నాయి.

తప్పిన సాయం

5వ పేజీ కొరవ

కొంటే తమ బాధ్యతా నిర్వహణలో వ్యవసాయాధికారులు నూరు శాతం న్యాయం చేసిన వారవుతారు.



నెల్లూరు నగరంలో జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న చంద్రశేఖర్, కృష్ణమ్మ, తన్నీరు కోటయ్య, బాబురావు, పూర్ణప్రకాష్ తదితరులు.

తెలుగునాట విస్తరించిన నెల్లూరు 'పంట' రెడ్లు!

తెలుగు నాట రెడ్లు సేద్యాలు చేసి అన్నదాతలయ్యారు. కత్తి చేబట్టి కదన రంగ నేతలయ్యారు. అనేక కులాలు రాష్ట్రాన్ని పరిపాలించాయి. రాజవంశాలలో రెడ్డి రాజులది ఆంధ్ర చరిత్ర అధ్యాయంలో అగ్రస్థానం. 'రట్టడి' రట్టోడి, రడ్డి పదాలు కాలక్రమేణా 'రెడ్డి'గా మారినట్లు ఆంధ్ర రాష్ట్ర చరిత్రలు చెబుతున్నాయి.

రాజ్యాధికారాన్ని చేబట్టిన మొదటి రెడ్లు 'పంటరెడ్లు'. వీళ్ల జన్మభూమి - నెల్లూరు, దువ్వూరు, బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతాలు వీరిక్కడి నుంచే దేశం నలుమూలలా విస్తరించి రాజ్యాలను స్థాపించారు.

పంటలు పండించడం వీరి ప్రధాన వృత్తి. కాబట్టి నెల్లూరు రెడ్లకు పంటరెడ్లని ప్రశస్తి వచ్చి వుంటుంది. ఈ రెడ్లకు 'కాపు' లనే పర్యాయ పదం కూడా వుంది. అయితే కోస్తా జిల్లాలలో కాపులైన వారు బలిజలు. అందువల్ల నెల్లూరు జిల్లాలో వీరిని 'రెడ్లు'గానే వ్యవహరిస్తున్నారు.

రాజమహేంద్రవరం వీరభద్రారెడ్డికి అంకితం ఇవ్వబడిన 'భీమేశ్వర' పురాణంలో మొదటి రాజ్యాధికారానికి వచ్చిన రెడ్లు నెల్లూరు మరియు పరిసర ప్రాంతాల వారని ఉటంకించబడి వున్నది.

రెడ్లు, కాకతీయులకు ఆశ్రితులు. వారి రాజ్యాలలో వీరు సైనికులుగానూ, సేనానులు గానూ రాజ్యాధిపత్యాన్ని వహించారు.

కృష్ణరాయల ఆముక్తమాల్యదలో 'రెడ్ల' ప్రస్తావన వున్నది.

మొల్ల రామాయణ కవయిత్రి ఆతుకూరి మొల్ల పంటరెడ్లను తన కావ్యంలో ప్రధానంగా ప్రస్తావించింది చూడండి -

"పంటల భాగ్యము గలరై
పంటలపై బంటుల మరబతుకుదురెలమిన్
పంటలు
మొదలైన కాపు ప్రజలానగరిన్"

మొల్ల నెల్లూరు జిల్లా వాస్తవ్యురాలు కాబట్టి తన కాలంలో ప్రాబల్యంలో వున్న పంట రెడ్లను ప్రత్యేకంగా ప్రస్తావించి తానూ నెల్లూరు జిల్లాకు చెందిన దాననే విషయాన్ని చెప్పక చెప్పింది.

రెడ్లలో 'పంటరెడ్డి' ప్రధాన విభాగం. వారిలో కూడా పాకనాటి, వెలనాటి విభాగాలు వున్నాయి.

కాకతీయుల కాలంలో గోనగన్నా రెడ్డి వీరోచిత జీవితం ఆంధ్రులకు తెలియంది కాదు. కాకతీయ సామ్రాజ్యం క్షీణ దశలో వున్నపుడు రెడ్లు చెలరేగి రాష్ట్రం నలుమూలల రెడ్డి రాజ్యాన్ని సంస్థాపించారు. కొండవీడును పరిపాలించిన రెడ్లు దేశటి రెడ్లు. వేమారెడ్డి అద్దంకి రాజ్యాన్ని, అనపోతారెడ్డి కొండవీటి రాజ్యాన్ని పరిపాలించారు. కుమారగిరి రెడ్డికి సంబంధించిన శాసనాలు నెల్లూరు జిల్లాలో చాలా లభించాయి.

శ్రీనాథ మహాకవి కొండవీటి రెడ్డి రాజ్యంలో 18 సంవత్సరాలు విద్యాధికారిగా మన్ననలందుకొన్నాడు.

కుమారగిరి, పెదకోమటి వేమారెడ్డి లాంటి ప్రభువులు రాజ్యకార్య దురంధరులై కూడా పండిత జన పోషకులై అనేక గ్రంథాల్ని అంకితం పుచ్చుకున్నారు. ఈ కాలంలో సంగీత సాహిత్యాలు సమంగా పురివిప్పి ఆడాయి.

తిక్కన పీఠం

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

ముక్కంటిరెడ్డి నెల్లూరులో మూలస్థానేశ్వరాలయాన్ని కట్టించాడు. కొండవీటిరెడ్లు శ్రీనాథుని అభ్యర్థన వల్ల నెల్లూరు జిల్లాలోని చాలా ఆలయాలకు భూరి దానాలిచ్చారు. వీటిలో ఆత్మకూరు శివాలయాలు, సంగం, సంగమేశ్వరాలయం, కృష్ణాపట్నం శివాలయం పేర్కొనదగినవి.

పంటరెడ్లు నెల్లూరు, దువ్వూరు, బుచ్చి ప్రాంతాల నుంచి దేశం నలుమూలలకూ విస్తరించి సామ్రాజ్యాధీశులైనప్పటికీ నెల్లూరును మరువలేదు. వారు నెల్లూరు కవులైన శ్రీనాథుడు, సూరన మొదలైన కవులను పోషించారు. జిల్లాలో పలు ఆలయాలకు భూరి దానాలను గుప్పించారు.

ఇప్పటికీ నెల్లూరు, ఒంగోలులలో పంటరెడ్ల వంశాకురాలే విశేషంగా, అశేషంగా విస్తరించి వున్నాయి.

రాష్ట్ర చరిత్రలో రెడ్డి వంశపు, పునాదులు నెల్లూరువని చెప్పవచ్చు. ఈ వ్యవహారం సింహపురీయులకు గర్వకారణం కూడా!!

సినిమా

ఎక్కమంటే ఎక్కా...

ఖుషీ సినిమా చూసినవాళ్లు ఈ చిత్రంలో హీరో పవన్ కళ్యాణ్ వెంట పడుతుండే వ్యాంప్ ముంతాజ్‌ను మరువలేరు. తమిళ చిత్రాల్లో ఐటమ్ సాంగ్‌లతో బిజీగా వుండే ముంతాజ్ ప్రస్తుత బరువు 90 కిలోలు. ఎందుకిలా లావయ్యారంటే; ప్రేక్షకులు నా అణువణువునూ అందరికంటే ప్రత్యేకంగా వుండాలని కోరుకొంటున్నారు. అందుకే ఇంత లావయ్యాను. వాళ్లు తగ్గమంటే

ముంతాజ్

రెండు నెలల్లో 70 కిలోలై పోతానంటుంది. షకీలాకు పోటీగా ముంతాజ్ వికారంగా లావయ్యి ప్రేక్షకుల కోసమే అయ్యాననడం విడ్డూరంగా వుంది.

విశ్రాంతి కావాలంటున్న ప్రియాంక

ఈ మధ్య బిజీ అయిన బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రాకు కొత్త సమస్య వచ్చి పడింది. తనకు విశ్రాంతి కావాలంటూంది. గతంలో ప్రియాంక చేతిలో సినిమాలు వుండేవి కాదు. క్రిష్ తర్వాత ఫుల్ బిజీ. చేతిలో వున్న సినిమాలను పూర్తి చేసుకొని కొన్నాళ్లు విశ్రాంతి తీసుకోవాలనుకొంటున్నాను. అందుకోసమే చాలా చిత్రాలను కూడా వదలుకున్నాను. మరికొన్నింటిలో అచితూచి సంతకాలు పెట్టాను. ఇన్ని చేసినా చివరకు మళ్లీ నాకు కాల్షీట్ల సమస్య వచ్చి పడిందంది. ప్రియాంక చేతిలో ప్రస్తుతం ఏడు సినిమాలున్నాయి. అందరూ సినిమాల్లేవని దిగులు పడుతుంటే ప్రియాంక మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తోందని అందరూ ముక్కున వేలేసుకొంటున్నారు.

దాసరి సినీ సంసారం

దర్శక, నిర్మాత దాసరి నారాయణరావు దురదృష్ట వంతుడనాలి. ఆయనకు ఇద్దరు కుమారులు. ఆయన ప్రతిభకు వారసులు కాలేకపోయారు. పెద్దకొడుకు తారక ప్రభు తండ్రికి నచ్చని పనులు చేసి దూరమయ్యాడు. చిన్నకొడుకు అరుణ్ కుమార్‌ను హీరోను చేద్దామనుకొంటే అతను తండ్రి ఆలోచనలకు విరుద్ధంగా వివాహం చేసుకోవడంతో కొంతకాలంగా దూరమయ్యాడు. ఈ మధ్య దాసరి నారాయణరావు ఆలోచనా సరళి మారింది. తన రెండో కుమారుడు అరుణ్‌కుమార్‌ను దగ్గరికి తీసుకొన్నాడు. ఇప్పుడు అరుణ్ తరచు దాసరి ఇంటికి వచ్చి వెళ్తున్నాడు. ఈ పరిణామం దాసరిని అభిమానించే వారందరికీ సంతోషం కలగజేస్తుంది.



'సామాన్యుడు' చిత్రంలో జగపతిబాబు, కామ్నజిత్మలానీ

కోరేది వాడు - ఇచ్చేది నేను

చిత్రం ఫేం రీమాసేన్ హీరోయిన్‌గా తమిళ చిత్రాల్లో బిజీగా వుంది. దీనికి కారణం గ్లామర్ ప్రదర్శన అనొచ్చు. కాని రీమా మాత్రం దీన్ని ఖండిస్తుంది. నన్ను కేవలం గ్లామర్ తారగా చూడటం సరి కాదు. ఎవరన్నా నా పట్ల అలాంటి అభిప్రాయంలో వుండడం నాకిష్టం వుండదు. జీన్స్, టీషర్ట్‌లలో మాత్రమే నేను చాలా అందంగా వుంటానని నేనెప్పుడూ అనుకోను. రీమా సేన్ మైనస్ గ్లామర్ అనో, ప్లస్ గ్లామర్ అనో - ఏ విషయాన్నీ నేను నిర్ధారించి చెప్పలేను. ప్రేక్షకుడికి కావాల్సిన దాన్ని అందివ్వడం నా బాధ్యత. ఇక్కడ ఇంకో విషయం కూడా వుంది. ఎవరి దృష్టి వారికుంటుంది. అలాగని అందరినీ తృప్తి పరచాలంటే తన తరం కాదంది. విశాల్ నేను రెండు, మూడు సినిమాల్లో కలిసి నటించినంత మాత్రాన ప్రేమించుకొంటున్నట్లు కాదు. నన్నింకా ప్రేమదోమ కుట్టలేదని రీమా స్పష్టం చేసింది.

రీమాసేన్

అందానికి ఊర్మిళ నిర్వచనం

రంగీలా ఫేం ఊర్మిళ అందాలకు నిర్వచనం చెబుతుంది. ఆడవాళ్ల అందం అంగాంగ సౌందర్యంలో వుంటుంది. మగాడి అందం అతడి వ్యక్తిత్వంలో వుంటుంది. కేవలం ముఖాకర్షణ కాదు. అతడి భంగిమల్లో, మాటతీరులో, అతడు వేసే జోక్స్‌లో, విట్స్‌లో వుంటుంది. మగాళ్లకు ఆడదాన్ని చూపులతో చంపేసే టాలెంట్ వుంటుందంది. ఇవన్నీ అనుభసారమా అంటే ఇన్నాళ్లుగా చిత్ర పరిశ్రమలో వున్నాను. లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ఎదురు ప్రశ్నించింది.

అభినయశ్రీ సెక్సీ శ్రీ

వ్యాంప్ అభినయశ్రీ తల్లి సీనియర్ నటి అనూరాధ డబ్బులు పీకడంలో కొత్త టెక్నిక్స్ ఫాలో అవుతోంది. కూతురు అభినయశ్రీని తన వారసురాలిగా సినిమాల్లో దించడమే గాక డిమాండ్ చేసి డబ్బు ఆర్జించే దారులు వేర్కుంది. మరీ సెక్సీ సీన్స్ చెయ్యాలంటే పారితోషికంతో పాటు అదనంగా కొంత మొత్తం ఇవ్వాలని అడుగుతుంది. ఇటీవల ఓ దర్శకుడు చిత్రంలో

శృంగార బోధ

సందర్భోచితంగా వచ్చే సీన్‌లో సిగరెట్ తాగమంటే పదివేలు అదనంగా అడిగిందట. ప్రతి సెక్సీ సీన్‌కు అదనంగా 20వేలు అడుగుతుండేసరికి అభినయశ్రీని బుక్ చేసుకోను నిర్మాతలు ముందువెనుక ఆలోచిస్తున్నారు. మార్కెట్ వుండగానే పదిరాళ్లు వెనకేసుకోవాలన్నది తన పాలసీ అని అభినయశ్రీ ఈ విమర్శలకు సమాధానంగా చెబుతుంది.

విదేశాలకైతే రెడీ!

పుర్రెకోబుద్ధి, జిహ్వకోరుచి అన్నారు పెద్దలు. గ్లామర్ తార సుష్మారెడ్డికి విచిత్రమైన అలవాటుంది. ఆమెకు కొత్త ప్రదేశాలంటే ఇష్టం. దీంతో విదేశాల్లో షూటింగ్ అంటే చాలు పారితోషికం తగ్గించుకోవడానికైనా రెడీ అంటుంది. ఎవరైనా పారితోషికం కాస్త తగ్గించుకోకూడదా అని అడిగితే షూటింగ్ ఎక్కడ? అని అడుగుతుంది. ఇండియాలోనే అని చెబితే సారీ... పారితోషికం తగ్గించుకోను అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేస్తుంది. నాకు లోపల ఒకటి బయటకు ఒకటి మాట్లాడటం తెలీదు. సినిమాలు, తిండి ముఖ్యంగా చాక్లెట్లూ, విదేశీ ప్రయాణం నా బలహీనతలు అని చెప్పేస్తుంది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ వుండాలన్నదేతన అభిమతమంటుంది.

పేరుపై 'చిరు' సర్కస్

చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌తేజకు అదే పేరు వుంచాలా లేక పేరు మార్చితే బావుంటుందా అని తర్జన భర్జన పడుతున్నట్లు తెలిసింది. చిరంజీవి అసలు పేరు శివశంకర ప్రసాద్. సినిమాల కోసం చిరంజీవి అనే పేరు పెట్టుకొన్నాడు. ఆ పేరు అతనికి బాగా కలిసొచ్చింది. సొంతపేరు తనకే తెలియనంతగా పాపులర్ అయ్యింది. ఇప్పుడు కొడుకు పేరు మరీ పెద్దదిగా వుండడం వల్ల కుంచపేరు పెడితే ఎలా వుంటుందా? అనే విషయాన్ని సంఖ్యా శాస్త్రజ్ఞుల సలహాలు తీసుకొంటున్నట్లు తెలుస్తోంది. పూర్తి పేరు కాకుండా రామ్‌చరణ్ అని వుంచితే సరిపోతుందా...

కొరవ 11వ పేజీలో

గుర్రం ఎక్కను

ఇటీవల ఒక తమిళ చిత్రం షూటింగ్‌లో భారీగా వుండే హీరోయిన్ నమితను గుర్రమెక్కమనడంతో వణికి పోయిందట. ఈ విషయాన్ని ఆమె వద్ద ప్రస్తావిస్తే గుర్రమంటే నాకు చచ్చే భయమండీ బాబూ అంటూ పాత విషయాలను చెప్పుకొచ్చింది. మా ఇంట్లో ఓ గుర్రపుశాల వుండేది. నాకు ఆరేళ్లప్పుడు మా ఇంట్లోని గుర్రమెక్కాను. ట్రెయినర్ వున్నాడు. ఒక రౌండ్ బాగానే పరుగెత్తింది. గుర్రం హఠాత్తుగా ఎక్కడో టపాకాయలు పేలిన చప్పుడు విన్నది. అంతే తోచిన దిక్కుకు పరుగెత్తింది. నేను దాని వీపు పైనుంచి క్రిందకు జారిపోయాను. చాలాసేపు వేలాడుతూనే వున్నాను. అలసిసొలసి అది నిలబడింది. దబ్బున కింద పడ్డాను. తలకు, వీపుకు గాయమయ్యింది. అప్పటి నుంచి గుర్రాలు ఎక్కడమంటే భలే భయమని చెప్పుకొచ్చింది.

'ప్రామిస్' పరమ చెత్తగా వుంది

చిత్ర సమీక్ష

గిద్దలూరుగోపాలరావు

మాధవ్, సూర్యంతో తన మనసులోని మాట చెప్పేందుకు సందేహిస్తుంటాడు. చెప్పు మాధవ్, భయపడకు. నువ్వు చెప్పాలనుకున్నది చెప్పు. నీ కోరిక తప్పక తీరుస్తాను అని సూర్యం, మాధవ్‌కు "ప్రామిస్" చేస్తాడు. ఆ ప్రామిస్ చిత్రానికి టైటిల్‌గా నిలిచింది. తన మనసులోని మాట చెప్పేందుకు మాధవ్ ఎందుకు సంకోచించాడో, అతని కోరిక తీర్చేందుకు సూర్యం ఎందుకు గట్టిగా ప్రామిస్ చేశాడన్నది చిత్రంలో కీలకమైన విషయం. సూర్యం కోరినా మాధవ్ సందిగ్ధంలో పడి తన కోరికను అప్పటికప్పుడు అక్కడికక్కడ చెప్పలేక పోతాడు.

సూర్యం, మాధవ్‌కు చేసిన ప్రామిస్ వెనుక ముఖ్యమైన కారణముంది. మాధవ్‌కు అంత విలువ ఇచ్చి ప్రామిస్ చేసినందుకూ బలమైన విషయమే వుంది.

మాధవ్ (కార్తీక్) ఒక పేదవాడు. సూర్యం (సూర్య) శ్రీమంతుడు. చిన్నతనంలో సూర్యం కుమారుడు రుషి(దేవ)ని ప్రాణాపాయం నుంచి పేదవాడైన మాధవ్ రక్షిస్తాడు. ఆ కృతజ్ఞతతో మాధవ్ పేద కుటుంబాన్ని సూర్యం ఆదుకుంటాడు. రుషి, మాధవ్‌ల స్నేహం వారి వయసుతో పాటు ప్రాణపదంగా ఎదుగుతుంది.

రుషి, భావన (మాధవి) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆడుతూ పాడుతూ ఆ ప్రేమజంట హాయిగా తిరుగుతుంది. తాను ప్రేమించిన అమ్మాయి భావన తన ప్రాణమిత్రుడు మాధవ్ చెల్లెలని కాస్త నిదానంగా తెలుస్తుంది. రుషి ప్రేమించింది తన చెల్లెలినే అని మాధవ్ గూడా తెలుసుకుంటాడు. పేదింటి పిల్లను తన కోడలిగా చేసుకునేందుకు శ్రీమంతుడైన రుషి తండ్రి సూర్యం అంగీకరిస్తాడో లేదోనన్న సంకోచం మాధవ్‌లో కలుగుతుంది. అడిగినా అంగీకరించక పోవచ్చునన్న భయం ఏర్పడుతుంది. అయినా అడిగి చూడాలనుకుంటాడు. సూర్యం దగ్గరకు పోగానే మాధవ్‌కు గొంతు పెగలదు. ఆ సమయాన, నీ మనసులోని కోరికేమిటో చెప్పు మాధవ్, నీ కోరిక తప్పక తీరుస్తానని సూర్యం, మాధవ్‌కు ప్రామిస్ చేస్తాడు. ఈ విధంగా "ప్రామిస్" చిత్రంలో చోటు చేసుకుంటుంది. ఆ సందర్భంలో అనుకోని అవాంతరం ఏర్పడటంతో మాధవ్ తన మనసులోని కోరిక చెప్పలేక పోతాడు.

ఈలోగా విక్రమ్ అనే యువకుడు తయారై, నేను నీ బావను, నిన్ను నేను పెళ్లి చేసుకోదలిచానని భావనకు చెప్తాడు. ఆమె వెంటపడి బలాత్కరిస్తాడు. అడ్డు తగిలిన వారిని అదరగొట్టాడు. ఇక్కడ ఫైటింగులకు స్థానం ఏర్పడింది. విక్రమ్ తన బావ అవునో కాదో తెలుసుకునేందుకు భావన తన తల్లిని అడుగుతుంది. ఆమె చెప్పలేక పోతుంది. ఇంతలో ఒక గుమస్తా (చిట్టిబాబు) ప్రవేశించి భావన తల్లిని ఆమె గతంలోకి ఈడ్చుక పోతాడు.

కొరవ 11వ పేజీలో

అంకిత అజ్ఞానా?

సినిమా వాళ్లు అప్పుడప్పుడు ఏది పడితే అది మాట్లాడేస్తుంటారు. ఎక్కువగా హీరోయిన్లే అతిశయోక్తులు చెప్తూ వుంటారు. అలాంటివి విన్నప్పుడు నోటిమీద వేలేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. హీరోయిన్ అంకితను ఈజిప్టు మహారాణి క్లియోపాత్రా బాగా ప్రభావితం చేసిందట. క్లియోపాత్రా పాటించే సౌందర్య సూత్రాలు అంకితకు బాగా నచ్చాయట. క్లియోపాత్రా తన అందచందాలతో ఎంతోమంది గొప్ప రాజుల్ని తన చుట్టూ తిప్పుకుంది. ఆమె సౌందర్యాన్ని కాపాడుకోవడం కోసం రోజూ క్షీరస్నానం చేసేదంటూంది. చరిత్ర గూర్చి అరకొర జ్ఞానంతో ఇంత మాట్లాడిన అంకితకు క్లియోపాత్రా అందగత్తె కాదని, ఆమె బాగా నల్లగా వుండేదని ఆమెది బాగా చట్టిముక్కనే వాదన తెలియదేమో? ఆంగ్ల రచయిత ఒకరు క్లియోపాత్రాది చట్టిముక్కు

కొరవ 11వ పేజీలో

వారఫలాలు

తేది 14-10-2006 నుంచి 20-10-2006 వరకు రాహువు కుంభంలో; కేతువు సింహంలో; శని కర్కాటకంలో; రవి, కుజ, శుక్రులు కన్యలో; గురు, బుధులు తులలో; మిథున, కర్కాటక, సింహ, కన్య రాశుల్లో చంద్రుడు సంచరిస్తాడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారం రాహువు కుంభంలోకి రావడం వల్ల మంచి జరిగే అవకాశం వుంది. కేతువు ఐదవ ఇంట మంచిది కాదు. అయినా గురువు వల్ల మేలు జరుగుతుంది. కేతువు చేసే చెడు కంటే రాహువు ఇచ్చే శుభ ఫలాలే ఎక్కువ. ధన ధాన్య లాభాలు బాగా వుంటాయి. కుటుంబంలో సుఖ సంతోషాలుంటాయి. వ్యవసాయ రంగంలోని వారికి శుభకాలం. ప్రభుత్వ ఆదరంతో ధనాదాయాలు ప్రాప్తిస్తాయి. ఉద్యోగులకు మంచి అభివృద్ధి కాలం. కేతువు కొంత ఆటంకాలు పెడతాడు. గణపతి నామం ఇంటిలో చేయాలి. దక్షిణామూర్తి పూజలు చేస్తూ వుండాలి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

రాహు, కేతువులు 10, 4 స్థానాల్లో సంచరిస్తారు. ఇది మంచిది కాదు. ఇతర గ్రహాల తాత్కాలిక గ్రహ సంచారం గమనించాలి. వృత్తి, వుద్యోగ, వ్యాపారాల్లో గొడవలుంటాయి. తల్లికి ఆరోగ్య భంగం రావచ్చు. స్థాన చలనం వుంటుంది. అధికారులతో సదవగాహన కలిగి వుండాలి. స్థిరాస్తులు పోగొట్టుకొనే అవకాశాలున్నాయి. కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. రాజకీయులకు మంచికాలం. ప్రభుత్వాదరం లభిస్తుంది. కళోపాసకులకు యోగకాలం. గణపతి హోమం, నవగ్రహ హోమం, దుర్గా హోమాలు చేయాలి. సుదర్శన హోమం చేయడం మంచిది. దీర్ఘరోగులు మృత్యుంజయ, ధన్వంతరి హోమాలు చేయాలి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వీరికి మూడవ రాశిలో కేతువు ధనాదాయాన్నిస్తాడు. శత్రువులు అణిగి వుంటారు. తొమ్మిదో ఇంట రాహువు వల్ల విద్యాభివృద్ధిని బాధిస్తాడు. ఊహించని సమస్యలుంటాయి. వృత్తి, వుద్యోగాల్లో కష్ట నష్టాలుంటాయి. జీవిత గమనంలో కొంత మార్పులు, కష్టాలుంటాయి. రుణాలు చేసే అవకాశాలున్నాయి. సంతాన విషయక ఇబ్బందులుంటాయి. విదేశీ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. అతి జాగ్రత్తగా లేకుంటే ఉద్యోగులు నష్టాల్ని ఎదుర్కోవలసి వుంటుంది. చండికేశ్వరుని, గణపతి, చిత్రగుప్తుని కొలవాలి. స్త్రీలు అత్యధికంగా ఈ పూజలు చేయాలి.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వీరికి రాహువు 8లో, కేతువు 2లోకి వస్తారు. ఈ కారణంగా అగ్ని భయం, రోగభీతి, బంధువులకు దూరం కావడం, భార్యకు కష్టనష్టాలుంటాయి. ధన లోపం అనుభూతిలోకి వస్తుంది. దూర ప్రయాణాలు కలిసి వస్తాయి. ఇంటిలో పెద్దలకు ఆరోగ్య భంగం ఏర్పడుతుంది. పేరు, ప్రతిష్టలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఇంటిలో వాద ప్రతివాదాలకు దిగవద్దు. ప్రశాంత వాతావరణాన్ని సృష్టించాలి. శాంత చిత్తత, ధ్యానం చేయడం మంచిది. వృత్తిలో బాగా వున్నా పెద్దగా మిగులుండదు. ఇతరులకు జామీను వుండడం మంచిది కాదు. ప్రతి అడుగు జాగ్రత్తగా వేయాలి. దుర్గాదేవిని, శనిని కొలవాలి. సూర్య నమస్కారాలు చేయడం మంచిది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

సప్తమ రాహువు, జన్మకేతువు రెండూ కూడా మంచిది కాదు. భార్య భర్తల మధ్య గొడవలుంటాయి. కాని ధైర్య సాహసాలతో దృఢ దీక్షతో ముందుకు సాగాలి. పబ్లిక్ రిలేషన్స్ దెబ్బతినే అవకాశాలున్నాయి. మిగిలిన గ్రహాలు బాగా వుండడం వల్ల కొంత ఎదుర్కొనే శక్తి ఏర్పడుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చేసే ఆలోచనలు మానుకోవాలి. కాని గృహ నిర్మాణాలు కలిసి వస్తాయి. ఏలినాటి శని వల్ల కొంత అశాంతి, చిక్కులు, సమస్యలుంటాయి. అధిక ఖర్చులు సంతాన మూలకంగా ఏర్పడే సూచనలున్నాయి. సూర్యుని, శనిని, రాహువును కొలవాలి. నవగ్రహ, గాయత్రి మంత్రం జపం చేయాలి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

వీరికి రాహు, కేతు సంచారం మేలు చేస్తుంది. గృహోపకరణాలు, వస్త్రాభరణాలు కొంటారు. శత్రువులు లొంగి వుంటారు. అనవసరపు భీతి తొలగి పోతుంది. కేతువు కొంత నష్టాల్ని కలుగ జేసినా అది అంతగా పట్టించుకోతగ్గది కాదు. సమస్యలు, బాధలు తొలగుతాయి. ఉద్యోగులకు, విద్యార్థులకు కొంత ఇబ్బంది వుంటుంది. ఆరోగ్యంలో మాటి మాటికీ మార్పులుంటాయి. కుటుంబంలో కేతువు తెచ్చే సమస్యల నుంచి బయటపడడానికి గణపతి, ఆంజనేయుని ప్రతి రోజూ కొలవాలి. ధ్యానాన్ని అలవాటు చేసుకోవాలి.

పంచాంగం

ముహూర్తాలు

తప్పనిసరైతే 19తేది త్రయోదశి గురువారం వృశ్చిక లగ్నంలో ఉదయం 8 నుంచి 9గంటలలోపల అన్నప్రాసన, కేశ ఖండనాదులు చేసుకోవచ్చు.

ఈ వారం చాలా ముఖ్యమైన గోచారం చోటు చేసుకొంటుంది. రాహువు కుంభంలోకి, కేతువు సింహంలోకి వస్తారు. వీరు ఒకటిన్నర సంవత్సర కాలం ఈ రాశుల్లో వుంటారు. ఈ కారణంగా గోచార ఫలితాల్లో కొంత మార్పులుంటాయి. ఈ వారం వార ఫలితాల్లో రాహు, కేతు సంచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ఫలితాలు స్థూలంగా ఈ ఒకటిన్నర సంవత్సరానికి సంబంధించినవి. మిగిలిన గ్రహాల దైనందిన సంచారాన్ని బట్టి ఫలితాల్లో కొంత సవరణ వుంటుంది.

అక్టోబరు తిథులు

14 శని అష్టమి సా.6.15గం.ల వరకు
15 ఆది నవమి రా.7.47గం.ల వరకు
16 సోమ దశమి రా.9.52గం.ల వరకు
18 మంగళ ఏకాదశి రా.12.21గం.ల వరకు
19 బుధ ద్వాదశి రా.3.02గం.ల వరకు
20 గురు త్రయోదశి తె.5.44గం.ల వరకు
21 శుక్ర చతుర్థశి పూర్తిగా

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

ఈ రాశి వారికి రాహు, కేతువులు. 5, 11 స్థానాలకు వస్తున్నారు. సంతాన విషయక ఇబ్బందులు కలిగిస్తాయి. కుటుంబంలో పెద్దగా కలతలు లేకపోయినా అనవసరపు సమస్యలుంటాయి. సంతానం యొక్క అభివృద్ధికి ఆటంకాలుంటాయి. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా వుండాలి. కాని ఆలస్యమవుతాయి. కానీ అవమానకరంగా ఫీలు కావలసిన అగత్యం లేదు గనుక స్త్రీలు శృంగార సమస్యలకు లోనుకారు. నిజానికి డయాబెటిస్ మూలంగా శృంగార స్పందన మందగించడం క్రమేణా జరుగుతుందే గాని వ్యాధి సోకిన వెంటనే జరగదు. కానీ కొన్ని పత్రికల పుణ్యాన డయాబెటిస్ వుందని తెలిసిన రోజు నుంచే పురుషుడు ఆందోళనకు గురవుతాడు. దంపతులు సెక్సాలిజిస్టును సంప్రదించి కౌన్సిలింగ్ పొందితే శృంగారాంశాలపై అవగాహనతో పాటు అన్యోన్యత కూడా పెంపొందుతుంది. దీని ద్వారా ఆందోళన నుంచి విముక్తులై శృంగార కలాపాలలో పరస్పరం సహకరించుకుంటూ శృంగార ప్రవర్తనలో అనువైన మార్పులు చేసుకొని మందగించిన శృంగార స్పందనను కూడా మెరుగు పర్చుకోగలరు.

నెల్లూరు డా॥ఇ.రాజగోపాలరెడ్డి

కావలి - పద్మిని

త్రివాన్మూరు సోదరీమణులుగా ప్రసిద్ధికెక్కిన వారు లలిత పద్మిని, రాగిణి. ఐదు దశాబ్దాల క్రితం అతివైభవంగా నిర్వహించబడుతుండిన కావలి విశ్వోదయ సాంస్కృతికోత్సవాలలో ఒకనాడు వీరి నాట్య ప్రదర్శన కావలి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. రంగుల లైట్లు, ఫోకసింగ్, స్టేజిపై ఉరుములు, మెరుపుల దృశ్యాలు ఆశ్చర్యపరిచాయి.అప్పటి ప్రిన్సిపాల్ రామానుజరావు నాయుడు గారి కృషి వల్లే వీరి నాట్యం సాధ్యమయ్యింది. శ్రీమతి పద్మిని గారు కాలధర్మం చెందారు. కావలీయులు, కళాభిమానులు మాత్రం ఆమెను మరువలేరు. పద్మిని కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి.

హైదరాబాద్ ప్రా॥నాగరాజారావు

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

రాహువు మూడో ఇంట, కేతువు తొమ్మిదవ ఇంట సంచరిస్తారు. దీనివల్ల సోదరులకు, తండ్రి, తండ్రి వంటి వారికి ఇబ్బందులుంటాయి. ఆరోగ్య భంగం, ధన నష్టం, సంఘంలో అప్రతిష్ట ఏర్పడే అవకాశాలున్నాయి. ఉత్సాహంతో, సాహసంతో చేస్తే విజయావకాశాలుంటాయి. పాడి, జంతువుల మూలక లాభం వుంటుంది. రాహు మూలక ఇబ్బందులు తొలగుతాయి. గడచిన ఒకటిన్నర సంవత్సరం కంటే కొంత మేలు. కేతువును ఎక్కువగా కొలవాలి. జపాదులు చేయించాలి. కేతు క్షేత్రాల్ని సందర్శించాలి. రావి చెట్టును, గణపతిని, జంట సర్పాల్ని ప్రతి దినం ప్రదక్షిణం చేయడం మంచిది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

వీరికి రాహువు రెండవ ఇంట, కేతువు ఎనిమిదవ ఇంట సంచరిస్తారు. ధన వ్యయం, ధన నష్టం, బంధు వర్గానికి దూరమవడం లాంటివి రాహువు వల్ల జరిగే అవకాశాలున్నాయి. కేతువు ఆరోగ్య లోపం కలుగజేస్తాడు. పొత్తి కడుపుకు సంబంధించిన ఆరోగ్య భంగం వుంటుంది. గణపతి హోమం, కేతువుకు విశేష పూజలు చేయాలి. ఆహార పదార్థాలు చూసి జాగ్రత్తగా స్వీకరించాలి. నోటికి రుచి అయినా ఒంటికి పడని వస్తువులు వాడరాదు. గణపతికి పెరుగు కొబ్బరి, నీటితో అభిషేకం చేయించాలి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

జన్మరాశిలోనే రాహువు వున్నాడు. కేతువు సప్తమంలో వున్నాడు. దీనివల్ల సరైన ఆలోచనలు రావు. మతి స్థిమితం వుండదు. దూర ప్రయాణాలు, పరగృహ వాసం ఏర్పడుతుంది. ప్రతిదీ చక్కగా ఆలోచించి చేయాలి. ఇతరుల సలహా వినడం మంచిది. భార్యా వియోగంతో పబ్లిక్ రిలేషన్స్ దెబ్బతింటాయి. వృత్తిలో కొంత మేలు జరుగుతుంది. నూతన వృత్తి, వ్యాపారాలు ప్రారంభిస్తారు. గడచిన ఒకటిన్నర సంవత్సర కాల ఫలితాలే ఎక్కువగా అనుభవిస్తారు. శ్రీకాళహస్తిలో రాహు, కేతు పూజ చేయించాలి. నవగ్రహ శాంతి, గణపతి, దుర్గల హోమం, దక్షిణామూర్తి, సుదర్శన హోమం చేస్తే అన్ని సమస్యలు తొలగుతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

పన్నెండవ ఇంట రాహువు, ఆరవ ఇంట కేతువు సంచరిస్తారు. నూతన సమస్యలు ఏర్పడుతాయి. ఆరోగ్య భంగంతో పాటు ధన వ్యయం వుంటుంది. సొంత ఆలోచనలు మానుకొని తెలివిగల వారి సాయంతో పనులు చేసుకోవాలి. రాహువు, దుర్గాదేవి హోమాలు చేయాలి. రాహు దశ జరుగకుండడం మంచిది. కేతువు వల్ల మేలు జరుగుతుంది. కోర్టు కేసుల్లో గెలుపు. రోగ నివారణ, రుణ విమోచనం ఏర్పడుతుంది. రాజకీయులకు మంచికాలం. విద్యార్థులకు యోగకాలం. వ్యాపారాలు సక్రమంగా జరుగుతాయి. శివుని కొలవాలి. ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలి.

జనవాణి

3వ పేజీ కొరవ

పోలీసుల అవినీతి అక్రమాలపై ఇకనైనా ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోకుంటే ప్రజల్లో ఆ శాఖ మరీ పలుచనై పోతుంది.

నెల్లూరు డి.విష్ణువర్ధన్

సరైన వేళలకు తిరగని బస్సులు

గూడూరు ఆర్టీసి బస్సు డిపోలో బస్సులు సరైన వేళలకు కదలడం లేదు. బస్టాండ్‌లోని బోర్డులో వున్న సమయానికి బస్సులను కదలించవలసి వుండగా అరగంట నుంచి గంట ఆలస్యంగా తీస్తున్నారు. ప్రయాణీకులు ఆర్టీసి బస్సుల కోసం వేచి చూసి విసుగెత్తి పోయి ఆటోలలో తమ గమ్య స్థలాలకు చేరుకోవలసి వస్తుంది. గూడూరు బస్టాండ్‌లో బస్సు బయలుదేర వలసిన వేళల్లో వీటిని తీయని సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా చేస్తే గాని డిపోకు ఆదాయం రాదు. గుమ్మళ్లదిబ్బ, వరగలి, చింతవరం రూటుల్లో ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, ఆటోవాళ్లతో కుమ్మక్కయ్యారా అనిపిస్తుంది పరిస్థితులు చూస్తుంటే. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సి వుంది.

కోట జి.రమణయ్య

షుగర్ వ్యాధి-శృంగారం

డయాబెటిస్ వున్న వాళ్లలో శృంగార స్పందన కొంతవరకు మందగిస్తుంది. కాబట్టి శృంగార మాధుర్యాన్ని పొందడానికి ఉపకరించే శారీరక మార్పులు కొంత ఆలస్యంగా జరుగుతాయి. సాంఘిక - సాంస్కృతిక పోడకల మూలంగా పురుషుడు ఆ పరిస్థితిని అవమానకరంగా ఫీలై ఆందోళనకు గురవుతాడు. డయాబెటిస్ వున్న పురుషులలో శృంగార సమస్యలకు ప్రధాన కారణం ఇటువంటి ఆందోళనే. పురుషులలో మాదిరిగానే డయాబెటిస్ వున్న స్త్రీలలో కూడా శారీరక మార్పులు

---

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

ఐచ్చి అధ్యక్ష ఎన్నిక

6తేదీ ఐచ్చి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక జరిగింది. బెజవాడ శివకోటారెడ్డి బి.ఏ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యతిరేక పక్ష సభ్యులైన మేనకూరు గోపాల కృష్టారెడ్డి గారు మాత్రం ఆ రోజు సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తున్నది. వారు యింతవరకు ప్రమాణ స్వీకారం గూడా తీసుకున్నట్లు లేదు. యిప్పటికి రెండు మీటింగులకు హాజరు కాలేదని తెలుస్తున్నది. ఏ సభ్యుడైనా మూడు సమావేశాలకు హాజరు కాకుంటే, బోర్డు వారు ప్రత్యేకంగా సభ్యత్వం పొడిగిస్తే తప్ప లేక పోతే సభ్యత్వం కోల్పోబడుతుంది. గోపాల కృష్టారెడ్డి గారభిప్రాయమేమిటో?

- విమర్శకుడు

సినిమా వార్తలు

నటి సావిత్రి వ్యవహారం

సినిమా నటి సావిత్రి - తల్లితండ్రుల నుంచి వేరై అభిరామపురంలో ఇల్లు తీసుకొని వుంటూంది. స్వతంత్రురాలుగా జీవితాన్ని ప్రారంభించింది. జెమినీ గణేషన్‌ని రిజిష్టరు మేరేజి చేసుకోబోతుందని ఊరులో అందరూ చెప్పుకుంటున్నారు. నిజానిజాలు తెలియవు కాని ఈ వార్త దావానలంలా వ్యాపించి పోయి వుంది. తండ్రి చౌదరి తనని మోసం జేశాడని సావిత్రి అనడం అన్యాయం అంటున్నారు చాలామంది.

- మల్లర్

మిస్టర్ జంటిల్‌మెన్స్

4వ పేజీ కొరవ

స్టేషన్ సిబ్బందిని దబ్బుతో ఖుషీ చేశారు. ఈ చర్యల ద్వారా డిఎస్పీ నైటు వీటును స్తంభింప జేసి కొడీలకు సహకరించారు. శాంతి ధ్వంసానికి వాడిన పొక్లెయిన్ నెల్లూరులోనే వున్నా సీజ్ చేయక పోవడానికి రాజకీయ నాయకుల ఒత్తిడి కారణమంటున్నారు. ఈ కేసు వ్యవహారంలో తానేదో నిజాయితీగా వ్యవహరిస్తున్నట్లు బిల్డప్ ఇవ్వడంలో భాగంగా సర్ డిఎస్పీ కన్నాజీ రావు ఈ కేసు విచారణ చేస్తున్న బాలాజీ నగర్ సీఐ తిరిపాలును ఈ బాధ్యతల నుంచి తప్పించారు. నగర సీఐ రాంబాబుకు ఈ కేసు విచారణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాంబాబు పాత రోజుల్లో మంచి ఎస్ఐనే. కాని నెల్లూరు సిఐగా ఆయన అశక్తుడై పోయాడు. తన లోని పాత రాంబాబును ఆయనే గుర్తుకు తెచ్చుకోలేని దోలాయమాన స్థితిలో వున్నారాయన. ఐజియైనా కడప రౌడీలను రాజకీయానికి లొంగక జైలుకు పంపించగలిగితే నెల్లూరు ప్రజలు ఆయనకు జేజేలు పలుకుతారు.

ప్రభుత్వ డ్రైవర్ల పెద్ద మనసు!

జిల్లాలో గుండె జబ్బులతో బాధ పడే చిన్నారుల శస్త్ర చికి త్సల నిమిత్తం కలెక్టర్‌కు వివిధ ప్రభుత్వ వుద్యోగుల నుంచి విరాళాలు అందుతున్నాయి. పెద్ద పెద్ద ఆఫీసుల నుంచి ఐదువేల రూపాయల లోపు విరాళాలు అందుతుండగా చిన్న వుద్యోగులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం తరపున 10 వేలు ప్రకటించారు. ఈ మొత్తాన్ని డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు టి.రమణయ్య జిల్లా కలెక్టర్ రవిచంద్రకు అందించారు.

స్వాహాపై కన్ను

4వ పేజీ కొరవ

సంస్థలు నడుస్తున్నాయి. ప్రభుత్వం నిధులు కాకుండా ఇంటర్నెట్ ద్వారా జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న నాలుగు సంస్థలు విదేశాల నుంచి లక్షలాది రూపాయల నిధులు సంపాదిస్తున్నాయి. దీంతో గతంలో సైకిళ్లపై తిరిగే ఈ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రస్తుతం కార్లలో తిరుగుతున్నారు. బిల్లుల మంజూరీకి ఇప్పటి ఎయిడ్స్ కంట్రోల్ డాక్టర్ గుర్తించి వున్నారని, ఆంధ్ర రాష్ట్రంలోనే బిసీలుగా వున్న రజకులను ఎస్సీ-ఏ కేటగిరిలో చేర్చాలన్నారు. రైతులకు ఇచ్చినట్లు రజకులకు చేదు ఘాట్లు, ల్యాండ్రీలకు ఉచితంగా కరెంటు ఇవ్వాలన్నారు. బిస్త, యాదవ కులాల పిల్లలకు ప్రత్యేకంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పాఠశాలల మాదిరి ప్రభుత్వం రజకుల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు పెట్టాలన్నారు. 60 ఏళ్ల వయస్సు పైబడిన వారికి ఇన్సూరెన్స్‌తో పాటు గృహ వసతి, భూవసతి కల్పించాలన్నారు.

కొరత తప్పదా?

4వ పేజీ కొరవ

మండపంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా నీలిశెట్టి చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా గుర్రం కృష్ణమూర్తి, కెవి చలమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా అచ్యుత సుబ్రహ్మణ్యం, బి.లక్ష్మీనారాయణ, కోశాధికారిగా గుండా ఆంజనేయులును ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా కనుమర్ల పూడి తిరుమలరావు, కారంశెట్టి వెంకట్రామయ్య, తాళ్లపాక హనుమంతరావు, సాధు నరసింహారావు, సరాబు సీతయ్య, బాదం వెంకటనారాయణ, ముక్కాల సత్యనారాయణ, బయ్యా వెంకట రమణయ్య, దేవిశెట్టి వెంకటసుబ్బయ్య, నాలా వెంకట సుబ్బారావు వ్యవహరిస్తారు.

దినేష్‌రెడ్డి

మొదటి పేజీ కొరవ

పరిణామం దినేష్‌రెడ్డిని ఖిన్నుడిని చేసింది. ఏ తప్పుకు తనకు ఇంత శిక్ష విధించారో అర్థం కాలేదాయనకు. చంద్రబాబు హయాంలో పనిగట్టుకుని తనను శిక్షించారని, తాను కాంగ్రెస్ సానుకూలుడిని అనే భావంతోనే ఈ వివక్ష జరిగిందని; ఇప్పుడు అదే కాంగ్రెస్ పాలనలో కూడా తనను రాచిరంపాన పెట్టడం అన్యాయమని బాధ పడుతుండేవాడు దినేష్‌రెడ్డి. ముఖ్యమంత్రినికలిసి కూడా ఇదే భావన వ్యక్తం చేశాడు. దానితో ఆయనకు అజ్ఞాతవాసం శిక్ష నుంచి విముక్తి కల్గించాడు ముఖ్యమంత్రి.

ఆర్టీసి అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థ. దేశంలోనే అతి పెద్ద రవాణా సంస్థ. అయితే అదొక సమస్యల పుట్ట. ఇంత కాలం దాన్ని నిర్వహించిన కృష్ణారావు చాలా సమర్థత ప్రదర్శించారు. నష్టాలు ఊబిలో చిక్కుకుని, మూతపడడం ఖాయం అన్నించే దశ నుంచి లాభాల బాట పట్టించాడు. వినూత్న వ్యాపార ప్రయోగాలతో ఆర్టీసి ప్రతిష్ట కూడా పెంచాడు. ఇప్పుడు ఆ లాభాల కొనసాగింపు దినేష్‌రెడ్డి భుజాల మీద పడింది. దాన్ని సక్రమంగా నిర్వహించి, సంస్థను నిలబెట్టాలంటే దినేష్‌రెడ్డి రోజుకు పదహారు గంటలు పనిచేయక తప్పదు. ఈ అవకాశాన్ని ఆయన ఎంత వరకు సద్వినియోగం చేసుకొంటాడో వేచి చూడాలి.

సాధారణంగా పోలీసు శాఖకు సంబంధించిన నియామకాలన్నీ ఇంటిలిజెన్స్ ఐజి అరవిందరావు సలహా సంప్రదింపులతో మాత్రమే చేయడం ముఖ్యమంత్రికి అలవాటు. అయితే దినేష్‌రెడ్డి విషయంలో ఆయన ఔనని కానీ, కాదు అని కానీ చెప్పలేదట. ఆర్టీసికి గిరీష్ కుమార్ అయితే అన్ని విధాలా సరితూగుతాడని అరవింద రావు అభిప్రాయమట. గిరీష్‌కుమార్ కూడా నీతి నిజాయితీలకు ప్రాణం ఇచ్చే అధికారి. గతంలో ఆర్టీసి విజిలెన్స్ విభాగానికి ఆయన నేతృత్వం వహించారు. అందువల్ల ఆ సంస్థలో అవినీతి, అసమర్థతలు ఎక్కడెక్కడ వున్నాయో ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. ఆ అవగాహనతో సంస్థను సరైన దారిలో పెట్టగలడని అరవిందరావు భావన. అయితే వీరిద్దరిదీ ఒకే కులం కావడం, సమీప బంధుత్వం కూడా వుండడంతో తాను ఏ సిఫార్సు చేసినా అపార్థాలకు దారితీసే ప్రమాదం వుందన్న భావనతో మౌనంగా వుండిపోయాడట అరవిందరావు.

'చిరు' సర్కస్

9వ పేజీ కొరవ

లేక మూడక్షరాలతో చరణ్‌ను చేస్తే బావుంటుందా... అనే దానిపై ఆలోచిస్తున్నారు. రామ్‌చరణ్ తేజ అనే పేరులో ఏడక్షరాలు వున్నాయి కనుక... దాన్ని మార్చితే మేలు అని కొందరు ఇప్పటికే సలహా ఇచ్చినట్లు చెబుతున్నారు. పేరులో ఏముంది? అని అనుకొనే రోజులు పోయాయి. పేరులోనే పెన్నిధి వుంది అని అనుకోవాల్సిన రోజులివి.



వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రవిచంద్రతో వైద్య ఆరోగ్య శాఖాధికారులు డాక్టర్లు సత్కబాల, ఆసండ్.

అంకిత

9వ పేజీ కొరవ

కాకపోయి వుంటే చరిత్ర పేరుగా వుండేదన్నాడు. క్లియోపాత్రాకు ఎలాంటి వారినైనా ఆకట్టుకొనే దాకచర్యం వుండడం వల్లే ఆమె జూలియస్ సీజర్ వంటి వారిని తన బుట్టలో వేసుకొంది. ఇది తెలియని అంకిత ఇష్టమొచ్చినట్లు మాట్లాడేసింది.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

ఇలా కథ వింత దారుల్లో సాగుతుంది. ప్రేమకు విజయం తథ్యమని నిర్ణయించబడుతుంది.

దర్శకుడు కె.పద్మనాభాచార్య వ్రాసిన కథ మామూలు ధోరణిలో చొకబారుగా సాగుతుంది. ఆయనే మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే కూడా వ్రాశాడు. ఈ అంశాల్లో దర్శకుడు తన సత్తా చూపలేక పోయాడు. మాటల్లో అశ్లీలత ఎక్కువగా చోటు చేసుకుంది. ప్రేమికుల మధ్య నృత్యాలు పేలవంగా వున్నాయి. వేణుమాధవ్, నర్సింగ్ యాదవ్, గుండు హనుమంతరావుల హాస్యం అపహాస్యంగా తయారైంది. మహేష్ కుమార్ సంగీతం వినసొంపుగా వుంది.

వేణు, కార్తీక్‌లు బాగా నటించారు. మాధవి శృంగార దృశ్యాలకే పరిమితమైంది. శృంగారం, ప్రేమ సన్నివేశాలను దర్శకుడు ఎక్కువగా చూపి విసుగెత్తించాడు. చిత్ర సీమలో ప్రేమ కథలు పెరుగుతున్నాయి. అందువల్ల ప్రేమ కథా చిత్రాల్లో కొంతలో కొంతైనా వైవిధ్యాన్ని చూపగలిగితేనే ఆ కథలో నిర్మించిన చిత్రాలు ఆకట్టుకుంటాయి. ఈ విషయమై ఈ చిత్ర దర్శకుడు దృష్టి సారించలేదు. అర్ధనగ్న నాట్యాలు, బూతు మాటలు, ఫైటింగుల మీద ధ్యాస వుంచితే చిత్రం విజయం సాధిస్తుందన్న అతని భావన వృధా అయింది.



చింతారెడ్డిపాళెం రోడ్డులో గుడిసెపైకి వెళ్లిన లారీ. రోడ్డు ప్రక్కన గుడిసెలు వేస్తే ఇటువంటి ప్రమాదాలు తప్పవు.

కార్పొరేషన్

4వ పేజీ కొరవ

విధి విధానాలు మారడం వల్ల 80 లక్షలయ్యింది. వినోదపు పన్ను ద్వారా వచ్చే రెండు కోట్లు శ్లాబ్ సిస్టం వల్ల బాగా తగ్గిపోయింది. కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్నును వసూలు చేస్తున్న వాణిజ్య పన్నుల శాఖ ఆ మొత్తాన్ని నేరుగా కార్పొరేషన్ వినియోగించిన విద్యుత్ తాలూకు బిల్లులకు గాను చెల్లిస్తున్నారు. జనరల్ గ్రాంటు లేవీ కార్పొరేషన్‌కు ఈ మధ్య రావడం లేదు.

ఇంత జరుగుతున్నా కార్పొరేషన్ వుద్యోగులు ఆదాయం పెరిగే వనరుల గూర్చి ఆలోచించడం లేదు. నగరంలో మూడు వేలకు పైగా కొత్తగా కట్టిన ఇళ్లకు

కొడితే ఒప్పే

4వ పేజీ కొరవ

రమాదేవి సైతం 50 శాతం పర్సంటేజీ అడుగుతున్నట్లు తెలిసింది. జిల్లాలో గత కొన్నేళ్లుగా జరిగిన ఎయిడ్స్ నిధుల స్వాహాపై ఆలస్యంగానైనా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ స్పందించింది. విచారణకు నడుం బిగించింది. ఈ వ్యవహారంలో కచ్చితమైన దర్యాప్తుతో సమాజంలో అత్యంత దౌర్భాగ్యులైన ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను దోచుకొన్న వారికి తగిన శిక్ష విధించాల్సి వుంది.



డెంగ్యూ, చికున్ గున్యాలను మించిన

కరీంనగర్ ఉపఎన్నిక జ్వరం

తతిమా పనులన్నీ ప్రక్కన పెట్టి, ఒక్క కరీంనగర్ ఉప ఎన్నిక సన్నాహాలకు మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారు ముఖ్యమంత్రి. ఆయన ఇంటికి వెళ్లినా, ఆయన సలహాదారు కెవిపి రామచంద్రరావు ఇంటికి వెళ్లినా కరీంనగర్ పేరు మారు మ్రోగి పోతున్నది. ఆ జిల్లా నుంచి వచ్చే వారికి రాచమర్యాదలు జరుగుతున్నాయి. గ్రామ స్థాయి కార్యకర్త వచ్చినా సరే, ముఖ్యమంత్రిని నేరుగా కలిసే అవకాశం లభిస్తున్నది. ఎంతో ఆప్యాయతతో కూడిన పలకరింపులు లభిస్తున్నాయి. ఆరు నూరైనా, నూరు ఆరైనా కరీంనగర్‌లో గెలిచి తీరాలన్నది ముఖ్యమంత్రి పంతం. అయితే పైకి మాత్రం దీన్ని చాలా తేలికగా తీసుకొంటున్నట్లు కన్పడుతున్నాడు. లోలోపల మాత్రం పకడ్బందీ వ్యూహం రచిస్తున్నాడు.

ఒక్కొక్క అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక మంత్రి, ప్రతి మండలానికీ ఒకరు లేదా ఇద్దరు ఎమ్మెల్యేలను ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టారు. ఆయా నియోజక వర్గాలు, మండలాలలో ఏ కులం ఓట్లు ఎక్కువగా వుంటే, ఆ కులం వారిని అక్కడ ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తున్నారు. మీకు డబ్బుతో పని లేదు, వనరులెక్కడ అని చూడనవసరం లేదు; పది ఓట్లు సంపాదించి పెట్టగల వాడు ఎవడు మీ దగ్గరకు వచ్చినా, వాడు ఏది అడిగితే అది చేసిపెట్టండి అన్నది ఇన్‌ఛార్జ్‌లకిచ్చిన సూచన. ఎన్నికల ప్రకటన వెలువడేలోగా ఎన్నిక జరిగే గ్రామాలకు వున్న కోరికలన్నీ తీర్చివేయాలని అధికారులకు, తతిమా మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు పంపారు. ఇంటెలిజెన్స్ ఐజి అరవిందరావు, కెవిపి రామచంద్రరావు, ఉప ఎన్నిక అభ్యర్థి జీవన్‌రెడ్డిలు దాదాపుగా ప్రతి రోజు సమావేశమై జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈ విషయంలో మరెవ్వరినీ విశ్వాసంలోకి తీసుకోవడం లేదు ముఖ్యమంత్రి.

అదే జిల్లాకు చెందిన మంత్రి ఎం.సత్యనారాయణరావు, పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావులను కూడా ప్రక్కన పెడుతున్నట్లు కన్పడుతున్నది. ఒకరకంగా చెప్పాలంటే కెకె పైన ముఖ్యమంత్రి మనసులో ఏదో అనుమానపు పురుగు తొలుస్తున్నట్లుగా కన్పడుతున్నది. వి.హనుమంతరావు, కెకె వంటి వారు ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు వెన్నుపోట్లు పొడుస్తారన్నది ఆ అనుమానం.

> **ఆరు నూరైనా, నూరు ఆరైనా కరీంనగర్‌లో గెలిచి తీరాలన్నది సిఎం పంతం. అయితే పైకి మాత్రం ఈ విషయాన్ని తేలికగా తీసుకొంటున్నట్లు కన్పడుతున్నాడు.**

అది కొంతవరకు నిజం కూడా. ఈ ఎన్నికలో గెలిస్తే, ఇక ముఖ్యమంత్రికి పట్టపగ్గాలు వుండవన్న భావన పార్టీలో సర్వత్రా వ్యాపించి వుంది. ఏదో ఒకరకంగా ఇక్కడ కాంగ్రెస్‌ను ఓడించడం, వీలైతే మూడవ స్థానానికి నెట్టివేయడం జరిగితే, ముఖ్యమంత్రి కొంతలో కొంత అదుపులో వుంటాడని; ఒక్క ఎమ్పీ స్థానంలో ఓడిపోవడం వల్ల కేంద్రంలో యుపిఏ ప్రభుత్వానికి వచ్చే ఉపద్రవం ఏదీ లేదు కాబట్టి, అధిష్టానం కూడా వెన్నుపోటుదారులను పట్టించుకోక పోవచ్చునని వీరు భావిస్తున్నారు.

కెకెకు కరీంనగర్‌లో ఓడించే శక్తి లేదు; గెలిపించే బలం అంతకంటే లేదు. అక్కడ ఆయనకు పరిచయాలే తక్కువ; అయితే వి.హనుమంతరావుకు పాత సంబంధాలున్నాయి. కరీంనగర్ కాంగ్రెస్‌లో కూడా తెలంగాణా వాదులు కొందరున్నారు. వారిలో ముఖ్యమంత్రి పట్ల సదభిప్రాయం లేదు. ఈ ఎన్నికలో గెలవడం అంటూ జరిగితే ఇక తెలంగాణా ఊసెత్తే వారే వుండరన్న భయం వారిలో వుంది. అటువంటి వారిని ప్రోత్సహించి, వెన్నుపోట్లకు ప్రయత్నం చేయవచ్చుననే అనుమానంతో, అందుకు విరుగుడు కూడా ఆలోచిస్తున్నాడు ముఖ్యమంత్రి.

ఇదే జిల్లాకు చెందిన శ్రీధరబాబు వంటి ఎమ్మెల్యేలను ఆయన ప్రత్యేకంగా పిలిపించి దువ్వుతున్నాడు. మంత్రిత్వాలు ఇవ్వలేదన్న అలుకతో వున్నారు వారు. జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా పెట్టాము కాబట్టి, ఆయన గెలిస్తే మంత్రిత్వ పోటీ నుంచి తప్పుకొంటాడు. అప్పుడు మీకు ఇబ్బంది వుండదు. కాబట్టి, మీమీ పలుకుబడులన్నీ వాడి ఎట్లైనా గెలిపించండి అని బ్రతిమలాడుతున్నాడు ముఖ్యమంత్రి.

ఇదిట్లా వుంటే ఈ నియోజక వర్గానికి జీవన్‌రెడ్డి సరైన అభ్యర్థి కాదు అన్న వాదన తలెత్తుతున్నది. వెనుకబడిన తరగతుల వారు అధికంగా వున్న నియోజక వర్గంలో, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఒక బిసి నేత నిలబడుతున్నప్పుడు, కాంగ్రెస్ పక్షంగా కూడా బిసి వుండడమే మెరుగని వీరు వాదిస్తున్నారు. రెడ్డి కులానికి నియోజక వర్గంలో పెద్దగా ప్రాచుర్యం లేదని; అగ్రవర్ణ ఆధిపత్యం వెలమలకు మాత్రమే పరిమితమని; అందువల్ల అగ్రవర్ణాల అవకాశాలన్నీ టిఆర్ఎస్‌కు, వెనుకబడిన తరగతుల ఉపయోగాలన్నీ టిడిపికి వెళ్లిపోయి, మధ్యలో కాంగ్రెస్ పార్టీ దీనంగా నిలబడి పోవలసి వస్తుందని వీరు వాదిస్తున్నారు. అయితే దీనితో ముఖ్యమంత్రి ఏకీభవించడం లేదు. మంచికో, చెడుకో జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రచారం చేశాము, ఇక మార్పు వుండదు అని ఖండితంగా చెప్పున్నారాయన.

మొత్తం మీద ప్రభుత్వ శిబిరంలో కరీంనగర్ ఉప ఎన్నిక జ్వరం నూటారు డిగ్రీల స్థాయిలో ఉడుకుమిడుకుగా వుంది. డెంగ్యూ, చికున్ గున్యాలు కలిసి వచ్చినంత తీవ్రంగా వుంది. డిసెంబరు నుంచి ఫిబ్రవరి మధ్యలో ఎప్పుడైనా ఎన్నిక జరగవచ్చు. అప్పటి వరకు ముఖ్యమంత్రికి, మంత్రులకు వేరొక పని అంటూ వుండదు.




కోడూరు - ఈదూరు చెరువులో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం.

విహెచ్‌కు ఢిల్లీ చీవాట్లు

రాజ్యసభ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుకు అధిష్టానం చీవాట్లు పెట్టినట్లు తెలుస్తున్నది. ఇటీవల జరిగిన రంగారెడ్డి జిల్లా సమీక్షా మండలి సమావేశంలో హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాడు. ఇదేమి ప్రభుత్వం అని వ్యాఖ్యానించాడు. ఇప్పటి వరకు జంట నగరాల శాసనసభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి, పి.జనార్దనరెడ్డి మాత్రమే ప్రభుత్వంపై చిటపటలాడుతూ వుండినారు. ఆ వరసలో విహెచ్ చేరి పోవడం ముఖ్యమంత్రికి ఆందోళన కల్గించింది. విహెచ్ ప్రకటనను ఈనాడు ప్రముఖంగా ప్రచురించడంతో, దాన్ని ఇంగ్లీష్‌లోకి అనువదించి ఢిల్లీకి పంపించారట ముఖ్యమంత్రి. సోనియాగాంధీతో సహా అందరు ఢిల్లీ పెద్దలకూ ఫిర్యాదు చేశారు. దానితో, ఆంధ్ర వ్యవహారాల పరిశీలకుడు దిగ్విజయ్‌సింగ్ జోక్యం చేసుకుని, హనుమంతరావును పిలిపించి, గట్టిగా చీవాట్లు పెట్టారట. సీనియర్ కాంగ్రెస్ వాదిగా వుండి, ప్రభుత్వంపై అట్లా బహిరంగంగా మాట్లాడడం మంచిది కాదని సలహా ఇచ్చాడట.

ఢిల్లీ పెద్దలలో ముఖ్యమంత్రి పలుకుబడికి నిదర్శనం ఇది. తన కాళ్ల క్రింద ఎవరూ అసమ్మతి కుంపటి వెలిగించకుండా, అటువంటి ప్రయత్నం చేస్తే, ఢిల్లీ నుంచి సహకారం లభించకుండా చాలా జాగ్రత్తలు తీసుకొంటున్నాడు ముఖ్యమంత్రి. ఒకసారి ఢిల్లీ పెద్దలు అసమ్మతి వాదులకు చెవి ఇవ్వడం మొదలు పెడితే, ఏమి జరుగుతుందో ఆయనకు బాగా తెలుసు. అందువల్ల ఆ ప్రయత్నాలను మొగ్గలోనే తుడిచి పెట్టడానికి తగిన ఏర్పాట్లను చేస్తూ వుంటారు.

సర్వ శిక్షా అభియాన్, నెల్లూరు



అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

ఇండ్లల్లో బాల కార్మికులుంటే ఇంటి యజమానికి 3 నెలల జైలు శిక్ష

బాల కార్మిక నిషేధ మరియు నియంత్రణ చట్టం 1986 "ఇండ్లల్లో పని చేసే బాల కార్మికులను 2006 అక్టోబరు 10వ తేదీ నుండి నిషేధించింది".

ఇండ్లల్లో బాల కార్మికులచే పని చేయించుకోవడం హానికరమైనదిగా గుర్తించడం జరిగినది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన యజమానులు శిక్షార్హులు.

శిక్ష : బాల కార్మిక చట్టం 1986 ప్రకారం 14 సం॥ వయస్సు నిండని వారిచే ఇండ్లల్లో, డాబాల్లో, హోటళ్లల్లో పని చేయించుకుంటే కనీసం 3 నెలలు జైలు శిక్ష లేదా రూ.10,000/-ల నుండి రూ.20,000/-ల వరకు జరిమానా లేదా రెండూను.

2006 అక్టోబరు 10వ తేదీ నుండి సర్వ శిక్షా అభియాన్ మరియు ఇతర సంబంధిత శాఖ అధికారులతో కలసి ఇండ్లల్లో పని చేసే బాల కార్మికులకై తనిఖీ దాడులు నిర్వహిస్తారు.

మీ ఇండ్లల్లో, డాబాల్లో, బంగళాల్లో మరియు అతిథి గృహాల్లో బాల కార్మికులు ఉంటే వారిని వెంటనే వారి తల్లిదండ్రుల వద్దకు చేర్పించి వారిని చదివించమని చెప్పండి. అలా చేస్తే మీరు బాల కార్మికుల భవిష్యత్తును మరియు దేశ భావి తరాన్ని, మన దేశ ప్రతిష్ఠను రక్షించిన వారవుతారు.

లేకుంటే

శిక్షార్హులవుతారు,

లేదా మీ సమీప మండల రెవిన్యూ అధికారి / మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి సమాచారం అందించండి. లేదా ఈ క్రింది ఫోను నెంబర్లను సంప్రదించండి.

సర్వశిక్షా అభియాన్, నెల్లూరు	:	0861 - 2320096
సి.యస్.ఓ. నెట్‌వర్క్ ప్రెసిడెంట్	:	94402 78730
అదనపు కమీషనర్, లేబర్	:	0861 - 2328002.

"మనందరం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కలసికట్టుగా కృషి చేద్దాం"

జిల్లా కలెక్టర్
మరియు ఛైర్మన్, SSA నెల్లూరు.